## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadrqadian.in

సంపుటి 6
సంచిక 33
వార్షిక చందా 575/-రూ॥

**19 ఆగష్టు, 2021 క్రీ, శ.** **19 జహూర్ 1400 హి, శ.**
**09 మోహర్రం 1443 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَقَدْ كَفَرَ الَّذِيْنَ قَالُوْٓا اِنَّ اللّٰهَ ثَالِثُ ثَلٰثَةٍ ۘ
وَمَا مِنْ اِلٰهٍ اِلَّآ اِلٰهٌ وَّاحِدٌ ؕ وَاِنْ لَّمْ يَنْتَهُوْا
عَمَّا يَقُوْلُوْنَ لَيَمَسَّنَّ الَّذِيْنَ كَفَرُوْا
مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ (المائدہ:74)

అనువాదం:''అల్లాహ్ ముగ్గురిలో ఒక్కడు'' అను పలుకువారు (కూడ) నిశ్చయముగా అవిశ్వాసమును అవలంభించినవారే. నిజమునకు ఒకే ఒక ఆరాధ్య దైవము తప్ప మరే ఆరాధ్యదైవము లేదు. వారు అను దానిని వీడక పోయినచో వారిలో అవిశ్వాసమును అవలంభించిన వారికి బాధాకరమైన శిక్ష తప్పక పట్టుకొనును. ( మాయిదా: 74).

## ఇన్నమా యఖ్‌క్షల్లాహ మిన్ ఇబాదిహిల్ ఉలమాఉ
## అనగా అల్లాహ్ తాలాకు భయపడువారే, అల్లాహ్ యొక్క దాసలులు, వారే ధార్మిక పండితులు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

దైవజ్ఞానుడు అనగా కేవలం అరబి వ్యాకరణమైన సర్ఫ్ వ నౌహ్ లేదా తర్కా శాస్త్రములో ఆరితేరిన పాండిత్యంను సాధించడం కాదు. దైవజ్ఞానుడు అనగా ఎల్లప్పుడు దైవానికి భయపడునట్టి గొప్ప వ్యక్తిత్వం గలవాడు. అతని నోటి నుండి అసభ్యకరమైన పదజాలం జాలువారదు. కాని నేడు మాత్రం జీవం చచ్చిన ప్రతి ఒక్కరు తమను తాము గొప్ప పండితులమని ప్రచారం చేసుకునే కాలము వచ్చిపడింది. ఆపై దైవజ్ఞానుడు అనే పదాన్ని తమకు కేటాయించుకున్నారు. ఈ కారణం చేతనే ఈ పదానికి చాలా అపహాస్యం జరిగింది. దేవుని ఆకాంక్ష మరియు ఉద్దేశములకు భిన్నముగా ఆ పదానికి అర్థాలు వర్ణించసాగారు. నిజానికి చూసినచో పవిత్ర ఖుర్ఆన్ ధార్మిక పండితులను గూర్చి ఈ విధముగా పేర్కొన్నంది. ఇన్నమా యఖ్‌క్షల్లాహ మిన్ ఇబాదిహిల్ ఉలమాఉ (ఫాతిర్: 29) అనగా అల్లాహ్ తాలాకు భయపడువారే, అల్లాహ్ యొక్క దాసలులు, వారే ధార్మిక పండితులు. కావున ఇప్పుడు చూడవలసిన విషయమేమనగా, ఎవరిలోనైతే భయభక్తులు, ధైవభీతి, నిష్టాపరతలు కనిపించవో వారు ఏ మాత్రం ఇలాంటి పేరుతో పిలువ బడడుటకు అర్హులు కారు.

వాస్తవాన్ని చూసుకున్నచో ధార్మిక పండితుల కోసం వాడబడే ఉలమా అనే పదం ఆలిం అనే పదానికి బహువచనం. ఇల్మ్ (విజ్ఞానం) అనగా ఖచ్చితమైన, నమ్మకమైన విషయాన్ని తెల్పుదానినే ఇల్మ్ (విజ్ఞానం) అంటారు. స్వచ్ఛమైన విజ్ఞానం మనకు పవిత్ర ఖుర్ఆన్ ద్వారా లభిస్తుంది. అంతేగాని యూనానీయుల తత్వజ్ఞానంతోగాని, లేదా నేటి ఆంగ్లేయుల తత్వజ్ఞానంతో గాని లభించదు. ఇది కేవలం స్వచ్ఛమైన విశ్వాసపు తత్వజ్ఞానంతో లభిస్తుంది. ఒక విశ్వాసి ప్రగతి, పరిపూర్ణత అతడు ఉలమాల స్థాయికి చేరుకోవడంలోనే ఉన్నది. పైగా వారికి విజ్ఞాన శిఖరస్థాయి అయినటు వంటి ఖచ్చితమైన నమ్మక స్థాయి లభించవలెను. కాని ఎవరైతే వాస్తవమైన విజ్ఞానం పట్ల అవగాహన రహితముగా ఉంటారో, విజ్ఞత, వివేకముల మార్గములు ఎవరిపై తెరువబడవో వారు తమను తాము ధార్మిక పండితులుగా పిలిపించుకున్నను వారు విజ్ఞాన విశిష్టతలు, ప్రత్యేకతల ప్రయోజనాల నుండి దూరంగానే ఉంటారు. నిజమైన విజ్ఞానం ద్వారా లభించునట్టి తేజస్సు, జ్ఞానం వారికి లభించవు. పైగా ఇలాంటి వారు నష్టాన్ని మరియు మోసాన్ని చవిచూస్తారు. వీరు తమ పరలోకాన్ని అంధాకారముతో, పొగలతో నింపుకుంటారు. ఇలాంటి వారిని గూర్చియే అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు. మన్ కాన ఫి హాజిహి అఅమా ఫహువ ఫిల్ ఆఖిరతి అఅమా (బనీ ఇస్రాయీల్: 73). అనగా ఈ ప్రపంచములో ఎవరైతే ఆంధుడిగా ఉంటారో వారు పరలోకంలో కూడ అంధుడిగానే ఉంటారు. అనగా ఎవరికైతే ఈ ప్రపంచంలో విజ్ఞానం, దైవ తేజస్సు, స్వచ్ఛమైన అవగాహన లభించదో వారికి పరలోకంలో ఏమి లభిస్తుంది. అల్లాహ్ తాలాను వీక్షించు కన్నులను ఈ ప్రపంచం నుండియే తీసుకొని వెళ్ళవలెను. ఎవరైతే అందుకు తగిన కన్నులను ఈ ప్రపంచంలో పుట్టించు కోలేడో అతడు అల్లాహ్ తాలాను ప్రసన్నం చేసుకొను భాగ్యమును పొందగలడని ఎలా భావించగలము.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 317, ప్రచురణ ఖాదియాన్ 2018).

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు హుజర్ అధ్యాయపు 3వ సూక్తి రుబమా యవద్దుల్లజీన కఫరూ లౌ కాను ముస్లిమీన ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు:

అవిశ్వాసుల ఆకాంక్షను గూర్చి అనగా వారు ముసల్మానులు అయినచో బాగుండునని ఎప్పుడు భావించారు? అని విశ్లేషకులు చాలా చర్చించారు. కొందరు ఏమి చెప్పాలో తెలియక ముసల్మానులు విజయం సాధించిన తరువాత ఇలా భావించుకొంటారు అని తెలిపారు. మరి కొందరు విశ్లేషకులు ప్రళయ దినమునకు ఆపాదిస్తూ ఆ సమయంలో మేము ముసల్మానులము అయినచో ఎంత బాగుండునో అని భావించుకుంటారు అని పేర్కొన్నారు. మరి కొందరు దీనిని ఇస్లామీయ ప్రగతికి సంకేతముగా భావించారు. అనగా ఇస్లాం ఎప్పుడు ప్రగతి పథంలో ముందుకు కొనసాగిన కూడ అవిశ్వాసులు ఈ విధముగా భావించుకొంటారని పేర్కొన్నారు.

పై అర్థాలన్నియు సరైనవిగానే భావించవచ్చును. .వీటిపై ఎలాంటి అభ్యంతరాలు లేవు. ఎందుకనగా అర్థం పర్థం లేని శత్రుత్వంను పెంచుకున్నప్పుడు ఇలాగే అవుతుంది. అరబ్‌కు చెందిన అవిశ్వాసులు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శత్రుత్వాన్ని పెంచుకున్నారు. కావున శత్రువు ప్రగతి సాధించిన ప్రతిసారి మానవుడు నేను అతడితో శత్రుత్వం పెట్టుకోకున్నచో బాగుండేది, నేను కూడ ఈ రోజు ప్రయోజనం పొందేవాడిని అని ఆలోచిస్తుంటాడు. వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కేవలం అసూయ వలన శత్రుత్వమును పెంచుకున్నారు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### జకాత్ మరియు దానధర్మాల ప్రోత్సాహం మరియు వాటి ప్రాధాన్యతలు:-

(1416) హజ్రత్ అబూ మసూద్ అన్సారి రజి యల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దాన ధర్మాలు చేయమని మమ్ములను ఆదేశించినచో మేము వెంటనే బాజారుకు వెళ్ళి (అక్కడ కూలిపని చేస్తూ) బరువులు మోసేవారము. ఫలితముగా మాకు వచ్చిన ముద్ (దాన్యం)ను సద్ఖా (దానధర్మాలు)గా చెల్లించేవారము. కాని నేటి పరిస్థితులను చూసుకున్నచో ఆ రోజు అలా పని చేసిన వారిలో కొందరి వద్ద నేడు ఒక్కొక్క లక్ష దినారులు ఉన్నాయి.

(1417) హజ్రత్ అద్ది బిన్ హాతిమ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు: చివరికి ఖర్జూరపు ముక్కను అయినా సద్ఖా (దానధర్మము)గా ఇచ్చి తమను తాము నరకం నుండి కాపాడుకొనుము అని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను అని తెలిపారు.

(1418) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా ఉల్లేఖించారు: వారు ఇలా తెలిపారు: ఒక మహిళ నా వద్దకు వచ్చింది. ఆమేతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ మహిళ యాచించ సాగింది. ఆ సమయంలో నా వద్ద ఏమి లేకుండెను, కేవలం ఒక ఖర్జూర పండు మాత్రమే ఉండెను. నేను ఆ పండును ఆ మహిళకు ఇచ్చాను. అందుకు ఆ మహిళ ఆ ఖర్జూర పండును రెండు ముక్కలుగా చేసి తన ఇద్దరు కుమార్తెలకు ఇచ్చింది. కాని ఆమే మాత్రం తినలేదు. ఆ తరువాత అక్కడి నుండి లేచి వెళ్ళిపోయింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి చేరుకున్నాక నేను ఆ విషయాన్ని దైవ ప్రవక్త (స)కు తెలిపాను. అందుకు దైవ ప్రవక్త (స) ఇలా తెలిపారు: ఎవరైన తమ కుమార్తెల వలన ఏదైన ఇబ్బందులకు గురి అయినచో ఆ కుమార్తెలు వారి కోసం నరకం నుండి కాపాడిన వారు అవుతారు.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008, ఖాదియాన్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును ప్రస్తావన కొనసాగుచున్నది. వారి రజి కాలంలో జరిగిన కొన్ని యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. నేడు కూడ ఆయా యుద్ధాలను గూర్చియే ప్రస్తావించబడుతుంది. బువైబ్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధాన్ని కొందరు హిజ్రి 13వ సంవత్సరములో జరిగినట్లు పేర్కొనగా, మరికొందరు హిజ్రి 16వ సంవత్సరంలో జరిగినట్లుగా చరిత్రకారులు పేర్కొన్నారు.

హజ్రత్ ముసన్నిఅ తమ ప్రతి మాట మరియు ఆచరణల ద్వారా ఎల్లప్పుడు ఎంతో న్యాయబద్ధమైన వ్యవహారమును ప్రజలతో వ్యవహరించేవారు. కష్టం, సుఖము రెండింటిలో వారికి తోడుగా నిలబడేవారు. వారు మాట్లాడిన ఏ మాటపైనైన అభ్యంతరం తెలుపు ధైర్యం ఎవరికి లేకుండెను.

ఓ ముసల్మానులారా! మీరు కూడ ఎన్నడు ఇలాంటి తప్పు చేయకండి. ఈ విషయంలో మీరు నన్ను అనుసరించకండి. నేను పొరపాటు చేశాను. పారిపోయేవారిని నేను వెంబడించాను. ఇలా చేయకూడదు. ఇవి ఇస్లామీయ సుగుణాలు. ఈ యుద్ధంలో ముసల్మానులకు చెందిన ప్రముఖ నాయకులు అమరులైనారు. ఉదా॥ ఖాలిద్ బిన్ హిలాల్ మరియు మస్‌వూద్ బిన్ హారిసలు.

హజ్రత్ ఉమర్ రజి అరబ్ ప్రాంతాలవైపు రాయబారులను పంపించి నాయకులను, తెగల పాలకులను మక్కాలో ఏకం కమ్మని ఆదేశాలు పంపించారు. ఎందుకనగా హజ్ సమీపిస్తున్నది. కావున హజ్రత్ ఉమర్ హజ్‌యాత్ర కోసం మక్కాకు ప్రయాణమయ్యారు. హజ్ రోజులలో అరబ్ తెగల వారందరు మక్కాలో ఏకమైయ్యారు. వారు హజ్ యాత్రను ముగించుకొని మదీనాకు చేరుకునే సరికి ఒక చాలా పెద్ద సైన్యం తయారైనది. హజ్రత్ ఉమర్ ఆ సైన్యానికి స్వయముగా నాయకత్వం వహించారు.

హజ్రత్ ఉమర్ షరాఫ్ ప్రాంతం నుండి సైన్యాన్ని సాగనంపుటకు తేదిని కూడ నిర్ణయించారు. ఖాదిసియా చేరుకున్న తరువాత సైన్యం అజీబుల్ అజానాత్ ప్రాంతంలో బస చేయాలని, మరియు అజీబుల్ ఖవాదస్ సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతాలలో సైన్యాన్ని తూర్పు మరియు పశ్చిమ దిశలలో వ్యాపింపజేయాలని కూడ ఆదేశలిచ్చారు. అజీబ్ ప్రాంతం కూడ ఖాదిసియా మరియు ముఘీసా ప్రాంతాల మధ్యలో ఉన్నటు వంటి ఒక నీటి చెలిమలు గల లోయ ప్రాంతం.

హజ్రత్ సఅద్ రజి ప్రస్తావనలో ఈ విషయమును తెలియజేయ దమైనది. కాని హజ్రత్ ఉమర్ ప్రస్తావనలో భాగమైనందున ఇక్కడ కూడ ఆ విషయాన్ని తెలియజేస్తున్నాను. హజ్రత్ సఅద్ ఖిలాఫత్ మార్గదర్శకాల మేరకు రెండవ సారి కూడ ఖాదిసియాలో ఒక నెల పాటు బస చేశారు. కాని ఈరానీయులలో ఎవరు కూడ వారిని ఎదురించుటకు ముందుకు రాలేదు.

పారసీకుల సైన్యములు అతీఖ్ నది ఒడ్డున ఉన్నది. అతీఖ్ నది కూడ ఫరాత్ నది నుండి వెలువడినదే. ముస్లిముల సైన్యములు కూదేస్ గోడ మరియు కందకాల వెంట ఉన్నది. కూదేస్ అనేది ఖాదిసియాకు సమీపములో ఉన్నటు వంటి ఒక ప్రాంతము. ఇది అతీఖ్ నది నుండి ఒక కిలో మీటరు దూరంలో ఉన్నది. ఈ అద్భుత మార్పు ముస్లిములలో ఎట్లు ఏర్పడినది. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు వారి ప్రవర్తనలు, వారి అలవాట్లలో ఒక విప్లవము సృష్టించెను. వారి నీచ జీవితమును అవి చంపివేసెను. వారిని మహా గొప్ప సద్గుణములు, అలవాట్ల స్థాయికి చేర్చెను. తద్వారా ఈ విప్లవము ఏర్పడినది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 జులై 2021, ( 23 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును ప్రస్తావన కొనసాగుచున్నది. వారి రజి కాలంలో జరిగిన కొన్ని యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. నేడు కూడ ఆయా యుద్ధాలను గూర్చియే ప్రస్తావించబడుతుంది. బువైబ్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధాన్ని కొందరు హిజ్రి 13వ సంవత్సరములో జరిగినట్లు పేర్కొనగా, మరికొందరు హిజ్రి 16వ సంవత్సరంలో జరిగినట్లుగా చరిత్రకారులు పేర్కొన్నారు. జిసర్ ప్రాంతంలో లేదా గత జుమా ప్రసంగంలో ప్రస్తావించబడిన జిసర్ యుద్ధంలో ముసల్మానులు ఓటమిని చవిచూసినప్పుడు హజ్రత్ ముసన్నిఅ రజి యుద్ధంను గూర్చిన పూర్తి వివరాలను హజ్రత్ ఉమర్ రజికు వ్రాసి పంపించారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి తన సన్నిధికి వచ్చిన రాయబారితో నీవు వెంటనే సైన్యం వద్దకు చేరుకొని వారిని అక్కడే ఉండమని, వారికి సహకరించుటకు మరోక సైన్యం త్వరలోనే వస్తుందని తెలియజేయుమని ఆదేశించారు.

(అల్ అఖ్బారుల్ తవాల్, అబూ హనీఫా దీనూరి, పుట 166-167, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

జిసర్ యుద్ధం ఓడిపోవడం వలన హజ్రత్ ఉమర్‌కు చాలా బాధ కల్గింది. కావున వారు వెంటనే అరబ్‌లో ఉన్నటువంటి ఖాజిలందరికి యుద్ధం కోసం ప్రజలను ప్రోత్సహించాలని లేఖలు వ్రాసారు. ఫలితముగా ఖాజీలు అరబ్ మొత్తంలో ఉత్సాహ భరిత ప్రసంగాలతో ప్రజలలో యుద్ధ ఆకాంక్షను పెంచారు. ఈ యుద్ధంలో పాల్గొనడానికి అరబ్‌కు చెందిన అనేక తెగల నుండి తండోపతండాలుగా ప్రజలు ముందుకు వచ్చారు. వారిలో క్రైస్తవ తెగలకు చెందిన వారు కూడ ఉన్నారు. కేవలం ముస్లిం తెగలకు చెందినవారే కాకుండా క్రైస్తవ తెగలకు చెందిన వారు కూడ ఆ యుద్ధంలో పాల్గొనడం కోసం ముందుకు వచ్చారు. హజ్రత్ ఉమర్ ఒక సైన్యాన్ని ఇరాక్ వైపు పంపించారు. హజ్రత్ ముసన్నిఅ కూడ ఇరాక్ సరిహద్దులో సైన్యాన్ని జమా చేసుకున్నారు. ఈ విషయం రుస్తుంకు తెలియగానే అతడు మెహరాన్ నాయకత్వంలో ముసల్మానులతో యుద్ధం చేయుటకు ఒక సైన్యాన్ని పంపినాడు. కూఫా నుండి మూడు మైళ్ళ దూరంలో హీరా పేరు గల ఒక నగరం ఉన్నది. మరల ఈ కూఫాకు సమీపంలోనే ఫరాత్ నది రెండుగా విడిపోతుంది. ఆ రెండవ భాగానికి బూయూబ్ అని నామకరణం చేశారు. ఆ నదీ ప్రాంతంలోనే ఈ రెండు సైన్యాలు ఎదురెదురు పడ్డాయి. యుద్ధం జరిగింది. ఈ యుద్ధం రమజాన్ మాసంలో జరిగింది. ఈ ప్రాంతానికి సమీపంలోనే తరువాత కాలంలో కూఫా నగరంను నిర్మించడం జరిగింది. ఈరానీ సేనాధిపతి అయినా మెహరాన్ నదిని మేము దాటి రావలెనా? లేకా మీరు దాటి వస్తారా? అని ప్రశ్నార్థక సందేశాన్ని పంపించాడు. అందుకు ముసన్నిఅ మీరే నదిని దాటి రండి అని సమాధానం పంపారు. గడిచిన యుద్ధంలో ముసల్మానులు నదిని దాటి వెళ్ళారు. కాని ఈ సారి కొనసాగుతున్న యుద్ధంలో వివేకతను ప్రదర్శిస్తూ ఈరానీ సైనికులనే నది దాటి రమ్మని సందేశాన్ని పంపి తన సైన్యాన్ని క్రమబద్ధీకరించుకున్నారు. హజ్రత్ ముసన్నిఅ

సైన్యాన్ని వివిధ భాగాలలో విభజించి, ఆయా భాగాలకు అనుభవజ్ఞులైన నాయకులను సేనాధిపతులుగా నియమించారు. ఆపై తమ ప్రఖ్యాత శమూస్ పేరుగల గుర్రంపై స్వారి చేస్తూ సైన్యం మొత్తాన్ని పరిశీలించి చూశారు. ప్రతి పతాకము ముందు నిలబడి యుద్ధానికి కావలసిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఉద్వేగభరితమైన పదాలతో వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఆ క్రమంలో వారు ఇలా ప్రసంగించారు: ఈ రోజు అరబ్‌కు మీ వలన ఎలాంటి మచ్చ పడదని భావిస్తున్నాను. దేవుని ప్రమాణం! మీలో ప్రతి సాధారణ సైనికుడు ఈ రోజు దేనిని ఇష్టపడుచున్నాడో నేను కూడ దానినే ఇష్టపడుచున్నాను. అనగా నేను మీరు ఇరువురం సమానులమే. ఇస్లాంకు ప్రాణాలు పోయునట్టి యువకులు ఎంతో ఉత్సాహ భరిత పదాలలో తమ నాయకునికి సమాధానాలు ఇచ్చారు. అలా ఎందుకు సమాధానం ఇవ్వరు. ఎందుకనగా హజ్రత్ ముసన్నిఅ తమ ప్రతి మాట మరియు ఆచరణల ద్వారా ఎల్లప్పుడు ఎంతో న్యాయబద్ధమైన వ్యవహారమును ప్రజలతో వ్యవహరించేవారు. కష్టం, సుఖము రెండింటిలో వారికి తోడుగా నిలబడేవారు. వారు మాట్లాడిన ఏ మాటపైనైన అభ్యంతరం తెలుపు ధైర్యం ఎవరికి లేకుండెను. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 372, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)( తారీఖే ఇస్లాం, బ ఎహద్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు, సయ్యద్ మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ గారు, పుట 23-24).(ముఅజముల్ బల్దాన్, సంపుటి 2, పుట 376) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 607).

హజ్రత్ ముసన్నిఅ రజి నేను మూడు తక్బీర్‌లు పలుకుతాను. మీరు సిద్ధముగా, దాడి చేయుటకు అనుకూలముగా ఉండండి, నాలుగవ తక్బీర్ పలుకగానే శత్రువులపై దాడి చేయండి అనిసైన్యానికి మార్గదర్శకం చేశారు. ఆపై హజ్రత్ ముసన్నిఅ రజి మొదటి సారి తక్బీర్‌ను పలుకుతూ ఈరానీ సైన్యంపై దాడి చేశారు. అందుకు ముసల్మానులు కూడ తక్బీర్ పలుకుతూ వెంటనే యుద్ధంలో పాల్గొన్నారు. మొదటి తక్బీర్ తరువాత బనూ అజల్ తెగవారు తమ వరుసలో నుండి ముందుకు కదిలారు. ఆ కారణం చేత వరుసలలో క్రమబద్దీకరణ చెడిపోయింది. ఆ దృశ్యాన్ని చూసి హజ్రత్ ముసన్నిఅ ఒక వ్యక్తి ద్వారా ఒక సందేశాన్ని పంపారు. ఆ సందేశమేమనగా, సైన్యానికి అమీర్ సలాంలు తెల్పుచున్నాడు. ఈ రోజు ముసల్మానులను అపజయానికి గురి చేయకండి. ఈ సందేశం అందగానే ఆయా తెగల వారు తమ వరుసలను మరల క్రమబద్దీకరించుకున్నారు. ఆ తరువాత ఒక భీకర యుద్ధం జరిగింది. పలితముగా ఈరానీ సైనికుల పట్టు తప్పిపోయింది. ఈ యుద్ధంలో ఈరానీ సైనికులు సుమారు 1 లక్ష మంది మృతి చెందినట్లు తెల్పుతుంటారు. ఈరానీ సైన్యాధ్యక్షుడు మెహరాన్ కూడ ఈ యుద్ధంలో హతమయ్యాడు. ఆ యుద్ధాన్ని యౌముల్ ఆషార్ అని కూడ అంటారు. అనగా ఆ రోజు యుద్ధంలో సుమారు 100 మంది వరకు 10, 10 శత్రుసైనికులను హతమార్చినారు ఉన్నారు. ఈరానీ సైన్యం ఓటమితో వంతెన వైపు పారిపోయింది. తద్వారా నదిని దాటి తమ సురక్షిత ప్రాంతాలకు పారిపోవచ్చని భావించింది. కాని హజ్రత్ ముసన్నిఅ తన సైన్యాన్ని తీసుకొని వారిని వెంబడించారు. ఆపై శత్రువులు వంతెనను దాటడానికి ముందే వారిని చుట్టు ముట్టారు. నదిపై ఉన్న వంతెనను కూలగొట్టి ఈరానీ సైనికులను హతమార్చినారు. ఆ తరువాత హజ్రత్ ముసన్నిఅ నేను ఓడిపోయిన సైన్యాన్ని ఎందుకు వెంబడించాను, నేను ఇలా చేయకూడదు అని చాలా బాధ పడ్డారు. ఆపై మరల ఇలా తెలిపారు: నేను చాల పెద్ద తప్పు చేశాను. పోరాడు శక్తిలేని వారితో పోరాడడం నాకు తగదు. ఇకపై ఎన్నడు నేను ఇలా చేయను అని వాపోయారు. ఆ తరువాత వారు ముసల్మానులకు హితబోధ చేస్తూ ఇలా అన్నారు: ఓ ముసల్మానులారా! మీరు కూడ ఎన్నడు ఇలాంటి తప్పు చేయకండి. ఈ విషయంలో మీరు నన్ను అనుసరించకండి. నేను పొరపాటు చేశాను. పారిపోయేవారిని నేను వెంబడించాను. ఇలా చేయకూడదు. ఇవి ఇస్లామీయ సుగుణాలు. ఈ యుద్ధంలో ముసల్మానులకు చెందిన ప్రముఖ నాయకులు అమరులైనారు. ఉదా।। ఖాలిద్ బిన్ హిలాల్ మరియు మస్‌వూద్ బిన్ హారిసలు. హజ్రత్ ముసన్నిఅ అమరుల జనాజ నమాజ్ చదివించారు. ఆపై ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! వీరు ఈ యుద్ధంలో పాల్గొన్నారనే విషయము , వారు ఎంతో విరోచితముగా పోరాడారు, నిలకడగా ఉన్నారు, వారు ఎలాంటి ఆందోళనకు గురి కాలేదనే విషయం ఒక్కటే నా బాధను, గాయాన్ని తగ్గిస్తుంది. అంతేగాకా అమరత్వం పాపమును తుడిచి వేస్తుందనే విషయము కూడ నాబాధను, గాయాన్ని తగ్గిస్తుంది.

ఈ యుద్ధంను గూర్చి చరిత్ర కారులు ఒక విషయాన్ని పేర్కొన్నారు. ఈ యుద్ధంలో జరిగిన ఒక ఘటన ద్వారా ముసల్మాను మహిళల ధైర్యం, వీరత్వం కూడ మనకు కనబడుతుంది. యుద్ధమైదానానికి దూరంలో ఉన్నటు వంటి ఖౌదాస్ ప్రాంతంలో ముసల్మాను మహిళలు మరియు పిల్లల కోసం గుడారాలు వేశారు. యుద్ధం ముగిసిన తరువాత ముసల్మానుల సైన్యం ఆ గుడరాల ముందు నుండి వెళ్ళు చుండగా ముసల్మాను మహిళలు పొరపాటున అది శత్రువుల సైన్యామని, తమపై దాడి చేయుటకు వస్తుందని భావించి, వెంటనే తమ పిల్లలను చుట్టుముట్టి తమ వద్ద ఉన్నటు వంటి ఆయుధాలను చేతపట్టుకొని చంపడానికి, చావడానికి సిద్ధమై ముందుకు వచ్చారు. ఆ సైన్యం సమీపంనకు చేరుకున్నా తరువాత అది ఇస్లామీయ సైన్యమేననే విషయంను వారు గ్రహించారు. ఆ సైనిక బృందానికి సేనాధిపతి అయినా అమర్ బిన్ అబ్దుల్ మసీహ్ ఎలాంటి తడబడి లేకుండా దేవుని సైన్యానికి చెందిన మహిళలకు ఈ వీరత్వమే ఆభరణమవుతుంది అని కొనియాడారు.

బూవైబ్ యుద్ధం ముగిసిపోయింది. కాని ఆ యుద్ధం ఎన్నో గుర్తులను, ప్రభావాలను మిగిల్చింది. ఈరానీయులతో ముసల్మానులు చేసిన ఏ యుద్ధంలో కూడ ఇంత పెద్ద సంఖ్యలో ఈరానీయులు మృతి చెందిన దాఖలాలు ఎక్కడ లేవు. ఈ యుద్ధం వలన జరిగిన ప్రయోజనమేమనగా, ఇరాక్ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ముసల్మానులకు పటిష్టత ఏర్పడింది. ఇరాక్ నుండి దజ్‌లా ప్రాంతం వరకు ముసల్మానులు విజయాన్ని సాధించారు. చిన్న చిన్న యుద్ధాల తరువాత చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలను కూడ ముసల్మానులు తిరిగి కైవసం చేసుకున్నారు. గతంలో ఇవి చేజారిపోయాయి. ఓటమిపాలైన ఈరానీ సైన్యం దజ్‌లా ప్రాంతానికి రెండవ వైపు చేరుకొని నిలబడడమే తమ ప్రాణాలకు శ్రేయస్కరమని భావించింది. ఈ విజయం తరువాత ముసల్మానులు ఇరాక్‌కు చెందిన అనేక ప్రాంతలాలలో వ్యాపించిపోయారు. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 373-374, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్, సేలాబి, పుట 361-363, దారుల్ ముఆరుఫ బెహ్‌రూత్ 2007)( అల్ ఫారూఖ్ షుబ్లీ నూఅమాని, పుట 82-84, ఇదారతుల్ ఇస్లామీయాత్ 2004) (అల్ కామిల్ ఫి త్తారీఖ్, సంపుటి 2, పుట 288- 291 హిజ్రి 13వ సం।।, వాఖిఅతు బువైబ్, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006) (తారీఖే తిబ్రి, అనువాదం, సంపుటి 2, భాగం 2, పుట 237-238, 240-241, నఫీసు అకాడమీ కరాచి 2004)( తారీఖే ఇస్లాం, బ ఎహ్‌దూ హజ్రత్ ఉమర్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు , ముకర్రం మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ పుట 28-29).

ఆ తరువాత ఖాదిసియా యుద్ధం జరిగింది. ఈ యుద్ధం హిజ్రి14వ సం।।లో జరిగింది. నేటి ఇరాక్‌లో ఖాదిసియా కూడ ఒక నగరమే. ఇది కూఫా నగరం నుండి 45 మైళ్ళ దూరంలో ఉంటుంది. హిజ్రి 14 సంవత్సరంలో హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఖిలాఫత్ కాలంలో ముసల్మానులు మరియు ఈరానీయుల మధ్య ఖాదిసియా ప్రాంతంలో భీకరమైన యుద్ధం జరిగింది. దాని ఫలితముగా ఈరానీయుల సామ్రాజ్యం ముసల్మానుల చేతికి అందినది. ఫారసీయులకు ముసల్మానుల విజయాలను గూర్చి తెలియగానే వారు వారు తమ నాయకుడైన ఫిరోజాన్‌తో రుస్తుంకు సందేశం పంపించారు. మీరు ఇరువురు పరస్పరం విభేదించుకొని, నేడు మీరు ఇరువురు ఒకవైపు ఫారసీయులను బలహీనపరుస్తూ, మరోవైపు శత్రువులకు ధైర్యాన్ని కల్పించారు. ఇప్పుడు పరిస్థితి ఎంత దుర్భరముగా ఉన్నదనగా ఇప్పుడు కూడ మీరు చేతులు ముడుచొని కూర్చున్నచో త్వరలోనే ఈరాన్ నాశనమై పోతుంది. ఎందుకనగా బాగ్దాద్, సాబాత్ మదాయిన్‌ల చుట్టు ప్రక్కల ప్రాంతాలు మరియు తక్రీతే బాగ్దాద్, మోసల్ మధ్యలో ఉన్నటు వంటి ప్రాంతాలు, బాగ్దాద్‌కు 30 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి లేదా 30 ఫారహ్‌ల లేకా 90 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ప్రముఖ నగరం వంటివాటిని ముసల్మానులు జయించారు. ప్రస్తుతం ఇప్పుడు ఒక్క మదాయిన్ నగరమే మిగిలియున్నది. ఇప్పుడైన మీరు

ఇరువురు కలుసుకోనట్లైయితే ముందుగా మేము మీ ఇద్దరిని హత్య చేసి, ఆ తరువాత మేము నాశనమై, ప్రశాంతగా కూర్చుంటాము అని అన్నారు. అనగా స్వయముగా మేము యుద్ధం చేస్తామని వారు తెలిపారు. అప్పుడు రుస్తుం మరియు ఫిరోజాన్ ఇరువురు కలసి బూరాన్‌ను పదవి నుండి తప్పించి యజిద్‌జర్‌ను సింహాసనంపై కూర్చోబెట్టారు. అప్పటికి యజిద్‌జర్ వయస్సు 21 సంవత్సరాలే. ఆపై వారు కోటలన్నింటిని, సైనిక శిభిరాలను సరిచేసుకున్నారు. హ్రజత్ మునస్నిఅ ఫారసీయులు చేసుకుంటున్న ఈ మార్పులన్నింటిని హ్రజత్ ఉమర్‌కు వ్రాసి పంపారు. అందుకు హ్రజత్ ఉమర్ రజి ఇలా సందేశాన్ని పంపించారు: దేవుని ప్రమాణం! నేను అరబేతర చక్రవర్తులతో అరబ్ చక్రవర్తులను, సైనాధికారులను పోరాడించాలని నిశ్చయించుకున్నాను. ఆపై వారు ప్రతి నాయకుడిని, సలహాదారుడిని, ప్రముఖ ప్రసంగీకులను, కవులను ఈ పోరాటం కొరకు సిద్ధము కావాలని ప్రకటన చేశారు. అదే విధముగా హ్రజత్ మునస్నిఅకు మీరు అరబేతర ప్రాంతాల నుండి తిరిగి అరబ్ మరియు అరబేతర సరిహద్దుల మధ్య ఉన్నటు వంటి ప్రాంతాలకు చేరుకొమ్మని ఆదేశించాలు పంపించారు. రబిఅ మరియు ముజర్ తెగలవారిని కూడ ఈ యుద్ధంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. (అల్ కామిల్ ఫిత్తారీఖు సంపుటి 2, పుట 294-295, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)(ప్రాంగ్ సీరత్ పుట 229)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 187)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 45).

హ్రజత్ ఉమర్ రజి అరబ్ ప్రాంతాలవైపు రాయబారులను పంపించి నాయకులను, తెగల పాలకులను మక్కాలో ఏకం కమ్మని ఆదేశాలు పంపించారు. ఎందుకనగా హజ్ సమీపిస్తున్నది. కావున హ్రజత్ ఉమర్ హజ్‌యాత్ర కోసం మక్కాకు ప్రయాణమయ్యారు. హజ్ రోజులలో అరబ్ తెగల వారందరు మక్కాలో ఏకమైయ్యారు. వారు హజ్ యాత్రను ముగించుకొని మదీనాకు చేరుకునే సరికి ఒక చాలా పెద్ద సైన్యం తయారైనది. హ్రజత్ ఉమర్ ఆ సైన్యానికి స్వయముగా నాయకత్వం వహించారు. హ్రజత్ అలీని మదీనాకు అమీర్‌గా నియమించి సైన్యాన్ని తీసుకొని బయలు దేరారు. ఆపై సరార్‌లో బస చేశారు. సరార్ కూడ మదీనా నుండి 3 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ఒక చెలిమతో కూడిన ప్రాంతం. మరల ఇలా తెల్పుచున్నారు. హ్రజత్ ఉమర్ స్వయముగా యుద్ధంలో పాల్గొంటారా? లేదా? అనే విషయం ఇంకా ఖచ్చితముగా నిర్థారించబడలేదు. (అల్ ఫారూఖ్, షుబ్లీ నుఅమాని, పుట 85-86, ఇదార ఇస్లామీయాత్ 2004)(ప్రాంగ్ సీరత్ 172)

సైన్యాన్ని తీసుకొని బయలుదేరారు. కాని స్వయముగా తామే నాయకత్వం వహిస్తారా? లేక కొంత దూరం వెళ్ళిన తరువాత మరెవరికైన నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారా? అనే విషయం ఇంకా నిర్థారణ కాలేదు. మొత్తానికి తారీఖే తబ్రీలో ఈ విధముగా పేర్కొన్నారు: హ్రజత్ ఉమర్ సమావేశంలో సలహా కోరగా అందరు వారిని సైన్యానికి స్వయముగా నాయకత్వం వహిస్తూ సైన్యాన్ని వెంటబెట్టుకొని పారసీ ప్రాంతానికి బయలుదేరమని సలహాలు ఇచ్చారు. సరార్ ప్రాంతానికి చేరుకునే వరకు హ్రజత్ ఉమర్ ఎవరితో కూడ మరల సలహాలు, సంప్రదింపులు జరుపలేదు. కాని హ్రజత్ అబ్దుర్రహ్మాన్ మాత్రం వారిని వెళ్ళకూడదని వారించిన వారిలో ఒకరు. మిగిలిన వారు మీరు తప్పకుండా సైన్యాన్ని తీసుకొని ఈరాన్ ప్రాంతానికి బయలు దేరండి అని సలహాలు ఇచ్చారు కాని హ్రజత్ అబ్దుర్రహ్మాన్ మాత్రం వెళ్ళకూడదని సలహా ఇచ్చారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ ఇలా తెలిపారు: నేటి వరకు నేను కేవలం ఆట హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కాకుండా మరెవరి కోసం నేను నా తల్లిదండ్రులను త్యాగం చేస్తాను అని పలుకలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత మరొకరి కోసం నేను పలుకను అని నిశ్చయించుకున్నాను. కాని ఈ రోజు నేను ఆ పదాలను పలుకుచున్నాను. ఓ వ్యక్తి! నీ కొరకు నా తల్లిదండ్రులు అంకితమైపోవు గాకా! ఈ విషయంలో తుది తీర్పును మీరు నాకు వదిలి వేయండని వారు హ్రజత్ ఉమర్‌తో అన్నారు. అనగా హ్రజత్ అబ్దుర్రహ్మాన్ గారు మరల హ్రజత్ ఉమర్‌కు సలహా ఇచ్చారు. అదేమనగా మీరు ఈ సరార్ ప్రాంతంలోనే ఉండిపోండి. ఈ సైన్యాన్ని మీరు మరొకరి నాయకత్వంలో ముందుకు పంపండి. మరల వారు ఇలా తెలిపారు: ఆది నుండి నేటి వరకు అల్లాహ్ తాలా మీ సైన్యం విషయంలో ఎలాంటి తీర్పును ఇస్తున్నాడనే విషయాన్ని మీరు చూస్తూనే ఉన్నారు. ఒకవేళ మీ సైన్యం ఓడిపోయినచో అది మీ ఓటమి అనబడదు. ఒకవేళ యుద్ధ ప్రారంభంలోనే మీరు అమరులైనచో లేదా ఓటమిపాలైనచో ముసల్మానులు ఎన్నడు కూడ తక్బీర్‌లు పలుకరు, లా ఇలాహ్ ఇల్లల్లాహ్ అని సాక్ష్యాన్ని ఇవ్వరనే భయం మాకు కల్గుతుందని వారు సలహా ఇచ్చారు. ప్రముఖులు మరియు మహాత్ములైన గొప్పగొప్ప సలహాదారుల సలహాల తరువాత హ్రజత్ ఉమర్ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హ్రజత్ అబ్దుర్రహ్మాన్ మరల సలహా ఇచ్చిన తరువాత హ్రజత్ ఉమర్ ప్రముఖుల నుండి మరల సలహాలు తీసుకున్నారు. ఆ తరువాత ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమావేశంలో వారు ఉపన్యసించారు. హ్రజత్ ఉమర్ ఇలా ఉపన్యసించారు: అల్లాహ్ తాలా ప్రజలను ఇస్లాంలో ఏకం చేశాడు. వారి మనస్సులో ఒకరిపట్ల మరొకరికి ప్రేమాభిమానాలు కల్పించాడు. ఇస్లాం ధర్మము అందరిని సోదరులను చేసింది. నేడు ముసల్మానులు అందరు ఒకే శరీరం వలే ఉన్నారు. ఒక భాగానికి బాధ కల్గినచో మిగిలిన భాగాలకు కూడ బాధకల్గుతుంది. కావున ముసల్మానులు తప్పనిసరిగా ఏ విషయంలోనైన సలహాలు సంప్రదింపులు జరుపుకోవాలి. ప్రత్యేకించి వారిలో ఉన్నటు వంటి అనుభవజ్ఞులతో సలహాలు , అభిప్రాయాలు తీసుకోవాలి. ఆ తరువాత ఏ విధమైన నిర్ణయమును తుది దశలో వెలువరుస్తారో అట్టి నిర్ణయము పట్ల ప్రీతిని కనబర్చుతూ దానిని అనుసరించాలి, దాని పట్ల విధేయత చూపాలి. ఈ క్రమంలో నేను కూడ మీలో అనుభవజ్ఞులైన, వివేకవంతులైన వారి నుండి సలహాలు తీసుకొని, వాటిని ఆమోదిస్తూ, వాటికి అనుగుణముగా ప్రజలను పాలించవలెను. యుద్ధాలను గూర్చి వారి ఎత్తుగడలను అనుసరించవలెనని భావిస్తున్నాను. ఓ ప్రజలారా! నేను కూడ మీ వలె ఒక వ్యక్తిగా మీలో ఉండాలని భావిస్తున్నాను. హ్రజత్ ఉమర్ ఇలా తెలిపారు: ఓ ప్రజలారా! నేను కూడ మీలో ఒకరిగా ఉండాలని భావిస్తున్నాను. యుద్ధంలో కూడ పాల్గొనాలని ఆలోచిస్తున్నాను. కాని మీ అనుభవజ్ఞులు నన్ను పాల్గొనకూడదని అడ్డుకుంటున్నారు. అందుకే నేను యుద్ధంలో పాల్గొనకూడదని ఇప్పుడు ఈ నిర్ణయం తీసుకున్నాను. మరొకరిని సైన్యాధ్యక్షుడిగా పంపాలని నిశ్చయించుకున్నాను. (తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 381, దారుత్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)(తారీఖే ఇస్లాం, బ ఎహద్ హ్రజత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ముక్రం సయ్యద్ మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ పుట 35-37).

ఆ సమయంలో హ్రజత్ ఉమర్ ఎవరి కోసమో ఎదురుచూడసాగారు. ఆ సమయంలో వారి వద్దకు హ్రజత్ సఅద్ లేఖ వచ్చింది. హ్రజత్ సఅద్ ఆ సమయంలో నజద్‌లో సద్కాత్ (దానధర్మాలను, జకాత్)ను వసూలు చేయుటకు వెళ్ళారు. ఆ సమయంలో హ్రజత్ ఉమర్ ప్రజలను మీ నాయకుడిని నియమించుటకు నాకు ఒకరి పేరును తెల్పండి అని కోరినారు. అందుకు హ్రజత్ అబ్దుర్రహ్మాన్ మీకు ఆ వ్యక్తి దొరికాడు కదా? అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హ్రజత్‌ఉమర్ ఎవరా వ్యక్తి? అని ప్రశ్నించారు. అందుకు హ్రజత్ అబ్దుర్రహ్మాన్ గారు కచ్చార్ యొక్క సింహం సఅద్ బిన్ మాలిక్ అనగా సఅద్ బిన్ అబీ వఖాస్ అని సమాధానం ఇచ్చారు. మిగిలిన వారు కూడ ఆ పేరుతో ఏకభవించారు. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 382, బాబ్ జికర్ అమరుల్ ఖాదిసియా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987).

తబ్రీలో ఈ విధముగా వ్రాసి యున్నది. హ్రజత్ ఉమర్ హ్రజత్ సఅద్‌ను సైన్యాధ్యక్షుడిగా నియమిస్తూ ఈ విధముగా హితోదేశం చేశారు: ఓ సఅద్! నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మామవు అని మరియు అనుచరుడివి అని భావించుకోకుము. ఎందుకనగా అల్లాహ్ తాలా చెడును చెడుతో దూరం చేయడు. చెడును మంచితోనే రూపుమాపుతాడు. అల్లాహ్ తాలా మరియు దాసుడి మధ్యలో విధేయత కాకుండా మరే అనుబంధము లేదు. ఈ విధముగా హితోపదేశం చేశారు. సైన్యం బయలు దేరుతున్న సమయంలో కూడ హ్రజత్ ఉమర్ హ్రజత్ సఅద్‌తో ఈ విధముగా అన్నారు: గుర్తుంచుకొనుము. మరోక హితబోధ చేశారు. నీవు చాలా కష్టమైన, సమస్యాత్మక బాధ్యతను చేపట్టావు. కావున నీ మనస్సుకు, నీ తోటివారికి

మంచిని అలవర్చుము. ఆ మంచి ద్వారానే విజయాన్ని సాధించుము. మరల గుర్తుంచుకొనుము. ప్రతి అలవాటును అలవర్చుకోవడం కోసం ఒక విధానం ఉంటుంది. మంచిని అలవర్చుకోవడానికి ఉన్నటు వంటి మార్గం సహనం. సహనం వహిస్తూ మంచిని అలవర్చుకొనుము. కావున నీకు కల్గునట్టి ప్రతి ఇబ్బందిని, బాధను దూరం చేసుకొనుటకు సహనంను పాటించుము. సహనం పాటించడం వలన నీలో దైవభీతి కూడ కల్గుతుంది. (తారీఖే తబ్రీ అనువాదం సంపుటి 2, భాగం 2, పుట 253-254, నఫీస్ అకాడమి కరాచి 2004).

మరల వారు రజి ఇలా తెలిపారు: నీతోటి ముసల్మానులను తీసుకొని షరాఫ్ మార్గం ద్వారా ఈరాన్‌కు బయలుదేరుము. షరాఫ్ కూడ నజద్ ప్రాంతంలో ఉన్నటు వంటి ఒక చెలిమ ప్రాంతం. ఇక్కడ సైన్యం ఏకమైనది కావున మీరు ఆ మార్గం ద్వారా ప్రయాణించండి అని వారు తెలిపారు.అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని ఏర్పర్చుకొనుము. నీ ప్రతి వ్యవహారంలో అతనినే సహాయం అడుదుము. మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, చాలా పెద్ద సంఖ్య ఉన్నటు వంటి సైన్యంతో పోరాడుటకు మీరు వెళ్ళుచున్నారు. వారి వద్ద యుద్ధ సామాగ్రి చాలా పెద్ద మొత్తంలో ఉన్నది. వారి యుద్ధ సామార్థ్యం కూడ చాలా ఎక్కువగానే ఉన్నది. యుద్ధరీత్యా చాలా సురక్షితమైన , పటిష్టమైన ప్రాంతాలతో యుద్ధం చేయుటకు మీరు వెళ్ళుచున్నారు. పచ్చదనం, పంట పొలాల వలన అది చాలా మంచి ప్రాంతం. వారి ఎత్తగడలకు మోసపోకుండా చూసుకోండి. ఎందుకనగా వారు అతి తెలివిని, వోనవూరితనంను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. మీరు ఖాదిసియా ప్రాంతానికి చేరుకోగానే మీరు పర్వతపు చివరి అంచులకు, మైదానాల ప్రారంభములకు చేరుకుంటారు. మీరు ఆ ప్రాంతాలలోనే స్థావరాలను ఏర్పర్చుకోండి, అక్కడి నుండి ఏ మాత్రం కదలకండి. ఎక్కడ ఉండాలనే ప్రాంతాన్ని కూడ తెలియజేయడం జరిగింది. మీరు వచ్చిన విషయం శత్రువులకు తెలియగానే వారు ఉగ్రరూపాన్ని దాలుస్తారు. వారు తమ స్వారి సైన్యం, నడక సైన్యంలతో , పూర్తి శక్తి సామార్థ్యం మేరకు మీపై దాడులు చేస్తారు. ఆ సమయంలో మీరు శత్రువుల ముందు పూర్తి నిలకడతో నిలబడి ఉన్నచో , మీరు శత్రువులతో పోరాడునంత వరకు పుణ్యం లభించును. మీ సంకల్పాలు మంచిగా ఉన్నచో మీకు తప్పకుండా విజయం లభించుననే నమ్మకం నాకు కల్గుతుంది. ఆ తరువాత వారు ఎన్నడు కూడ ఇలా ఐక్యతతో మీతో పోరాడుటకు సహసించరు. ఒకవేళ వారు ప్రయత్నించిన కూడ వారి మనస్సులు వారికి సహకరించవు. భయాందోళనలతో కూడిన మనస్సుతో వారు మీతో యుద్ధం చేస్తారు. ఒకవేళ మీకు ఏదైన క్లిష్ట పరిస్థితి ఎదురైనచో మీరు ఈరాన్‌కు సమీపంలో ఉన్నటు వంటి మీ ప్రాంతాలకు చేరుకొనండి. అనగా ఒకవేళ ఓటమి కనబడుచున్నచో, తప్పని పరిస్థితులలో వెనుకడుగు వేయవలసి వచ్చినచో సమీపంలో ఉన్నటు వంటి మైదానాలను వీడి మీ ప్రాంతాలలో సురక్షితమైన పర్వతపు ప్రాంతాలకు చేరుకొనుము. ఫలితముగా మీకు మీ ప్రాంతాలలో ఉన్నందున మీకు చాలా ధైర్యం చేకూరుతుంది. మీ ప్రాంతాలను గూర్చి అవగాహన మీకు చాలా ఉంటుంది. ఈరానీయులు మీ ప్రాంతాలకు చేరుకున్నచో అవగాహన రహితం వలన భయాందోళనకు గురి అవుతారు. ఫలితముగా అల్లాహ్ తాలా కూడ మీకు మరల విజయాన్ని ప్రసాదించును. విజయం లభించును అనే నమ్మకం హ॥జ్రత్ ఉమర్‌కు ఉన్నది. ఒకవేళ తాత్కాలికముగా వెనుకడుగు వేయవలసి వచ్చిన కూడ చివరికి విజయం ముసల్మానులనే వరించును అనే విషయం హ॥జ్రత్ ఉమర్‌కు తెలిసిపోయింది. మొత్తానికి ఈ సైన్యపు ప్రతి కదలిక హ॥జ్రత్ ఉమర్ నుండి వచ్చే ప్రతి ఆదేశానికి అనుగుణముగానే కొనసాగుతుంది. ఈ విషయాన్నే తబ్రీ ఈ విధముగా వ్రాసారు:

హ॥జ్రత్ ఉమర్ షరాఫ్ ప్రాంతం నుండి సైన్యాన్ని సాగనంపుటకు తేదిని కూడ నిర్ణయించారు. ఖాదిసియా చేరుకున్న తరువాత సైన్యం అజీబుల్ అజానాత్ ప్రాంతంలో బస చేయాలని, మరియు అజీబుల్ ఖవాదస్ సమీపంలో ఉన్నటు వంటి ప్రాంతాలలో సైన్యాన్ని తూర్పు మరియు పశ్చిమ దిశలలో వ్యాపింపజేయాలని కూడ ఆదేశలిచ్చారు. అజీబ్ ప్రాంతం కూడ ఖాదిసియా మరియు ముఘీసా ప్రాంతాల మధ్యలో ఉన్నటు వంటి ఒక నీటి చెలిమలు గల లోయ ప్రాంతం. ఈ లోయ ప్రాంతం ఖాదిసియా నుండి 3 మైళ్ళ దూరంలో మరియు ముఘీసా నుండి 32 మైళ్ళ దూరంలో ఉన్నది. హ॥జ్రత్ ఉమర్ హ॥జ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్‌కు వ్రాసిన లేఖ ద్వారా రెండు అజీబ్ ప్రాంతాలు ఉన్నట్లుగా మనకు చరిత్ర ద్వారా తెలుస్తుంది. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 386-387, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)( తారీఖే ఇస్లాం, బ ఎహద్ హ॥జ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ముకర్రం సయ్యద్ మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ గారు పుట 48-50) ( ముఅజముల్ బల్దాన్, సంపుటి 3, పుట 131) ( ముఅజముల్ బల్దాన్ పుట 304).

హ॥జ్రత్ ఉమర్ రజి హ॥జ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ నాయకత్వంలో 4వేల మంది సైన్యాన్ని ఈరాన్ వైపు సాగనంపారు. ఆ తరువాత యమన్‌కు చెందిన 2వేల మంది సైన్యం, నజద్‌కు చెందిన 2 వేల సైన్యం కూడ వారితో కలిసిపోయింది. మార్గ మధ్యలో బనూ అసద్‌కు చెందిన 3వేల మంది సైనికులు మరియు అష్అత్ బిన్ ఖైస్ ఖంది వర్గానికి చెందిన 1 వెయ్యి 7 వందల మంది సైనికులు కూడ యమన్‌కు చెందిన సైన్యంలో చేరిపోయారు. ముసల్మానుల సైన్యం నెమ్మది నెమ్మదిగా ఇంతకు ముందు అక్కడ ఉన్నటు వంటి సైన్యంతో కలిసి సుమారు 30వేలకు పైబడి చేరుకున్నది. ఈ సైన్యపు ప్రత్యేకతను ఈ విషయం ద్వారనే తెలుసుకోవచ్చును. అనగా ముసల్మానుల సైన్యంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి బదర్ యుద్ధంలో పాల్గొన్నటువంటి 99 మంది అనుచరులు కూడ పాల్గొన్నారు. తబ్రీ వారి సంఖ్యను 70కి పైబడి ఉన్నది అని పేర్కొన్నాడు. అదే విధముగా ఇస్లాం ప్రారంభ దశలో నుండి బైఅతే రిజ్వాన్ వరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను పొందిన 310కి పైబడిన అనుచరులు కూడ ఈ సైన్యంలో పాల్గొన్నారు. అదే విధముగా మక్కా విజయంలో పాల్గొన్న 300ల మంది అనుచరులు కూడ ఈ సైన్యంలో పాల్గొన్నారు. 700 మంది సైనికులు స్వయముగా అనుచరులు కాకపోయినా కూడ వారు అనుచరుల కుమారులమనే భావజాలం ఉన్నవారు కూడ పాల్గొన్నారు. హ॥జ్రత్ సఅద్ బిన్ వఖాస్ షరాఫ్ చేరుకొని బస చేశారు. ముసన్నిఅ 8వేల మంది సైనికులను తీసుకొని కూఫాకు సమీపంలో నీటి చెలిమ ఉన్నటు వంటి ఒక లోతట్టు ప్రాంతమైన జూ ఖఅర్ వద్ద ఇస్లామీయ సైన్యం కోసం ఎదురు చూస్తున్నారు. ఆ సమయంలో వారు మృతిచెందారు. వారు బషీర్ బిన్ ఖాసిమియాను తమ ప్రతినిధిగా నియమించారు. (అల్ కామిల్ ఫి త్తారీఖ్ సంపుటి 2, పుట 299-302, దారుత్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 333).

ముసన్నిఅ మృతి చెందారు. హ॥జ్రత్ సఅద్ షరాఫ్ ప్రాంతానికి చేరుకొని సైన్యం యొక్క పూర్తి వివరాలను తెలియపరుస్తూ హ॥జ్రత్ ఉమర్‌కు లేఖ వ్రాసారు. అందుకు హ॥జ్రత్ ఉమర్ రజియే సైన్యాన్ని స్వయముగా క్రమబద్ధీకరిస్తూ ఆదేశాలు జారిచేశారు. ప్రత్యుత్తరములో హ॥జ్రత్ ఉమర్ ఈ విధముగా వ్రాసారు: మీరు సైన్యాన్ని ముందుగా 10, 10 మందితో కూడిన ఒక బృందంగా ఏర్పాటు చేసి, వారిపై ఒక్కొక్క సేనాధిపతిని నియమించండి, మరల ఆయా సేనాధిపతులపై మరొక సైన్యాధిపతిని నియమించండి. ఆ తరువాత వారి సంఖ్యను లెక్కించి వారిని ఖాదిసియా వైపు పంపించండి. నీ ఆధ్వర్యంలో ముఘీరహ్ బిన్ షోఅబ సైన్యాన్ని ఉంచుకొనుము. హ॥జ్రత్ ముఘీరహ్ బిన్ షోఅబ సైన్యాన్ని తన ఆధీనంలో ఉంచుకొమ్మని హ॥జ్రత్ ఉమర్ రజి హ॥జ్రత్ సఅద్‌ను ఆదేశించారు. ఆ తరువాత జరిగే పరిణామాలను ఎప్పటికప్పుడు వ్రాసి నాకు పంపించండి అనగా యుద్ధంలో ప్రతి రోజు ముసల్మానులకు అనూకులముగా ఏర్పడుచున్న పరిణామాలను, పరిస్థితులను వ్రాసి పంపిచగలరని ఆదేశించారు. హ॥జ్రత్ సఅద్ ఆయా మార్గదర్శకాలకు అనుగుణముగా సైన్యాన్ని క్రమబద్ధీకరించి, హ॥జ్రత్ ఉమర్ కు పూర్తి వివరాలను వ్రాసి పంపించారు. ప్రతి 10 మంది సైనికులపై ఒక సేనాధిపతిని నియమించడం అనే సాంప్రదాయం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం నుండి వస్తుంది. (తారీఖే తబ్రీ, సంపుటి 4, పుట 115-116, దారుల్ ఫికర్ 2002).

మరొక లేఖలో హ॥జ్రత్ ఉమర్ రజి హ॥జ్రత్ సఅద్ రజికు ఈ విధముగా వ్రాసారు: నీ మనస్సుకు నచ్చజెప్పుకొనుము, నీ సైన్యానికి ఎల్లప్పుడు

హితోపదేశం చేస్తూ ఉండుము. సహనం వహించుము, తొందరపడకుము. ఎందుకనగా దేవుడు సంకల్పానికి అనుగుణముగా ప్రతిఫలమును అందిస్తుంటాడు. నీపై ఉన్నటు వంటి బాధ్యత, నీవు నిర్వహిస్తున్న బాధ్యతలను పూర్తి జాగురూకతతో నెరవేర్చుము. దేవుని నుండి ఎల్లప్పుడు శ్రేయస్సును కోరుకొనుము. లా హౌల్ వలా ఖువ్వత్ ఇల్లా బిల్లాహ్‌ను అధికముగా పఠించుము. మీ సైన్యం ఎక్కడి వరకు చేరుకున్నది అనే విషయాన్ని నాకు ఎప్పటికప్పుడు తెలియజేయుము. మీతో పోరాడుటకు వచ్చిన మీ శత్రుసైన్య అధిపతి ఎవరు? అతని పేరు ఏమిటి? అనే విషయాన్ని కూడ తెలియజేయుము. ఎందుకనగా నేను కొన్ని మార్గదర్శకాలను మీకు ఇవ్వలేక పోవుచున్నాను. అందుకు కారణం మీ పరిస్థితులు మరియు మీ శత్రువుల స్థితిగతులను గూర్చి నాకు పూర్తి స్థాయిలో వివరాలు తెలుపక పోవడమే. కావున పూర్తి వివరాలను పంపించుము. తద్వారా నేను సరైన మార్గదర్శకాలను అందించగల్గుతాను. అదే విధముగా ఇస్లామీయ సైన్యపు కదలికలను కూడ కళ్ళకు కట్టినట్లుగా వర్ణించుము, అదే విధముగా మీరు ఉన్నటు వంటి ప్రాంతాన్ని గూర్చి, అదే విధముగా ఈరానీ సామ్రాజ్యపు రాజధాని అయినా మదాయిన్ నగరాల మధ్యఉన్నటు వంటి ప్రాంతాలను గూర్చి కళ్ళకు కట్టినట్లుగా ప్రస్తావించుతూ లేఖ వ్రాయుము. అనగా ప్రతి చిన్న చిన్న విషయాన్ని కూడ తెలియ జేయాలని, అదే విధముగా ఇస్లామీయ సైన్యపు ప్రతి కదలికను వివరముగా తెలియ జేయాలని ఆదేశించారు. దేవునికి భయపడాలని, దేవునిపైనే నమ్మకాన్ని పెంచుకోవాలని, మీరు చేస్తున్న పనిలో విజయం కొరకు అతనినే విశ్వసించమని, దేవుడు మిమ్ములను తప్పించి ఈ కార్యసిద్ధి కొరకు ఇతర జాతులను తీసుకవచ్చుననే విషయానికి భయపడండి.

(తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 387, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012)( తారీఖే ఇస్లాం, బ ఎహద్ హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు, ముకర్రం మీర్ మహ్మూద్ అహ్మద్ నాసిర్ గారు, పుట 50-51)

అనగా ఎల్లప్పుడు మీలో ఈ భయం ఉండాలి. అంతేగాని మిమ్ములను గుత్త తీసుకున్నాడని భావించకండి. ఒకవేళ మీరు ఈ బాధ్యతను సరిగా నిర్వర్తించకున్నచో మిమ్ములను ఈ బాధ్యతల నుండి తప్పించి అల్లాహ్ తాలా ఈ కార్యసిద్ధి కొరకు మరొక జాతిని ముందుకు తీసుకవచ్చును. మొత్తానికి అల్లాహ్ తాలా తన కార్యమును ఏ విధముగానైన నెరవేర్చుకొనును అని తెలిపారు.

కావున హజ్రత్ సఅద్ ఖాదిసియా చేరుకొని తన సైన్యం బస చేసిన చోటును గూర్చి, వాటి నలుదిక్కుల సరిహద్దులను గూర్చి ఎంతో వివరముగా హజ్రత్ ఉమర్‌కు తెల్పుచూ లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ఉమర్ మీరు ఆ ప్రాంతంలోనే ఉండండి. శత్రువులే మీపై ముందుగా దాడి చేస్తారు. ఒకవేళ శత్రువులు ఓడిపోయినచో మీరు మదాయిన్ వైపు ముందకు వెళ్ళండి అని సమాధానం పంపించారు. (తారీఖే తబ్రి, సంపుటి 4, పుట 117-118, దారుల్ ఫికర్ 2002)

హజ్రత్ సఅద్ రజి ప్రస్తావనలో ఈ విషయమును తెలియజేయ దమైనది. కాని హజ్రత్ ఉమర్ ప్రస్తావనలో భాగమైనందున ఇక్కడ కూడ ఆ విషయాన్ని తెలియజేస్తున్నాను. హజ్రత్ సఅద్ ఖిలాఫత్ మార్గదర్శకాల మేరకు రెండవ సారి కూడ ఖాదిసియాలో ఒక నెల పాటు బస చేశారు. కాని ఈరానీయులలో ఎవరు కూడ వారిని ఎదురించుటకు ముందుకు రాలేదు. అందువలన ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి కొంత మంది ఈరానీ చక్రవర్తి అయినా యజీద్‌జర్‌కు ఒక లేఖ వ్రాసారు. అరబ్‌కు చెందిన కొందరు వ్యక్తులు చాలా కాలంగా ఖాదిసియాలో నివాసం ఉంటున్నారు. మీరు వారిని ఎదురించుటకు నేటి వరకు ఏ సైన్యాన్ని పంపించలేదు. వారు ఫరాత్ ప్రాంతం వరకు ఆధీనపర్చుకున్నారు. జంతువులను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఒకవేళ మీరు సహాయాన్ని పంపినచో మేము సర్వస్వాన్ని వారికి అప్పగించెదము. ఈ లేఖ చదివిన తరువాత యజీద్‌జర్ రుస్తుంను పిలిపించగా, అతడు (రుస్తుం) ఇతర కారణాలను తెల్పుచూ యుద్ధం చేయడాన్ని దాట వేయసాగాడు. ఆపై యుద్ధం నుండి తప్పుకుంటూ తన పదవిలో అనగా సైన్యాధిపతిగా జాలినూస్‌ను నియమించమని సలహా ఇచ్చాడు. కాని చక్రవర్తి ముందు రుస్తుం ఎత్తుగడలు ఏమి ఫలించలేదు. చివరికి తానే సైన్యాధిపతిగా వ్యవహరిస్తూ సైన్యాన్ని ముందుకు తీసుకోవలసి వచ్చింది.

హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ రజికు మరొక లేఖ ఈ విధముగా వ్రాసారు: మీరు రుస్తుంకు ఇస్లాం సందేశాన్ని అందించడానికి వీరులను, విజ్ఞులను, దృఢశరీరాకృతి గల వారిని పంపించ గలరు. ముందుగానే మీరు యుద్ధాన్ని ప్రకటించకండి, శత్రువుకు కూడ ఇస్లాం సందేశాన్ని అందించండి. ఇలాంటి పరిస్థితులలో అందించే సందేశంను ఒకవేళ వారు తిరస్కరించినచో అది శత్రువుల వినాశనానికి, ముసల్మానుల విజయానికి కారణంగా నిలుస్తుందని అల్లాహ్ తాలా తెలిపినాడు. మీరు ప్రతి రోజు నాకు లేఖలు వ్రాస్తునే ఉండండి. ఆ తరువాత హజ్రత్ సఅద్ 14 మందిని ఎంపిక చేసి వారిని ఈరాన్ చక్రవర్తి అయినా యజీద్‌జర్‌కు ఇస్లాం సందేశాన్ని అందించడం కోసం ఈరానీ ఆస్థానానికి రాయబారులుగా పంపించారు. ముసల్మానులందరు గుర్రాలపై స్వారి చేయసాగారు, వారిపై దుప్పట్లు ఉన్నాయి, వారి చేతులలో కొరడాలు ఉన్నాయి. అందరి కంటే ముందుగా హజ్రత్ నుఅమాన్ బిన్ ముఖ్రిన్ చక్రవర్తితో సంభాషించారు. ఆ తరువాత ముఘీరహ్ బిన్ జరార్, ముఘీరహ్ చక్రవర్తితో ఇలా అన్నారు: మీరు యుద్ధమైన చేయవలసి ఉంటుంది. లేదా జిజియానైన చెల్లించవలసి ఉంటుంది. ఇక మీ ఇష్టం ఒకవేళ మీరు మాకు సామంత రాజులుగా ఉంటూ జిజియా చెల్లిస్తారా లేదా మాతో యుద్ధం చేస్తారా? మీరే నిర్ణయించుకోండి. ఇక మూడవ విషయం ఏమిటనగా ఒకవేళ మీరు ఇస్లాంను స్వీకరించినచో మీరు అన్ని విధాలుగా సురక్షితముగా ఉంటారు. అందుకు యజీద్‌జర్ “ ఒకవేళ రాయబారులను హత్యచేయుట తప్పుకానిచో నేను మీ అందరిని ఇక్కడే చంపివేసేవాడిని. మీ కొరకు నా వద్ద ఏమియును లేదు. ఇక్కడి నుండి పారిపోండి” అని సమాధానం ఇచ్చాడు. ఆ తరువాత అతడు ఒక తట్ట నిండా మట్టిని తెప్పించి వారి నెత్తిమీద పెట్టిస్తూ దీనిని మీరు తీసుకపోండి అని ఆగ్రహాన్ని వ్యక్తపరుస్తూ, తన సైనికులకు ఈ రాయబారులను మదాయిన్ నగర శివారుల నుండి వెళ్ళగొట్టండి అని ఆదేశించాడు. ఆసిమ్ బిన్ అమర్ ఆ మట్టి తట్టను ఎత్తుకొని దానిని హజ్రత్ సఅద్‌కు అందిస్తూ ఇలా అన్నారు: మీకు శుభవార్త. అల్లాహ్ తాలా మనకు ఈ సామ్రాజ్యపు తాళం చెవులను అప్పగించాడు. ఈ ఘటన జరిగిన చాలా రోజుల వరకు కూడ ఇరుపక్షాల వారు మౌనంగానే ఉన్నారు. రుస్తుం తన సైన్యాన్ని తీసుకొని సాబాత్ ప్రాంతంలో గుడారాలు వేసుకొని ఊర్చున్నాడు. యజీద్‌జర్ యుద్ధం చేయమని ఆదేశించిన కూడ యుద్ధం చేయకుండా కాలక్షేపం చేయసాగాడు. కాని అక్కడి ప్రజలు మాత్రం మాకు రక్షణ కల్పించండి. లేనిచో మేము అరబ్‌ల అధికారమును స్వీకరిస్తాము, వారి పట్ల విధేయతను చూపుతాము అని రాయబారాలు పంపసాగారు. అందుకు తప్పని పరిస్థితులలో రుస్తుం సైన్యాన్ని తీసుకొని ముందుకు వెళ్ళవలసి వచ్చింది. అలా ఈరాన్ సైన్యం సాబాన్ నుండి బయలు దేరి ఖాదిసియా మైదానాలలో గుడారాలను వేసుకున్నది. రుస్తుం సాబాత్ నుండి బయలు దేరుచున్నప్పుడు అతని సైన్యంలో 1లక్ష30వేల సైనికులు ఉన్నారు. అతనితో పాటు 33 ఏనుగులు ఉన్నాయి. రుస్తుం మదాయిన్ నుండి ఖాదిసియా వరకు చేరుకోవడానికి 4 నెలల సమయం పట్టింది. రుస్తుం ఖాదిసియాలో గుడారాలను ఏర్పాటు చేసుకొని మరుసటి రోజు ఇస్లామీయ సైన్యాన్ని పరిశీలనగా చూశాడు. ఆపై ముసల్మానులను తిరిగి వెళ్ళిపొమ్మని లేదా సంధి కుదుర్చుకోండి అని సందేశాన్ని పంపించాడు. రుస్తుం ఇలా అన్నాడు: ఓ ముసల్మానులారా! మీరు సంధి చేసుకోండి లేదా తిరిగి వెళ్ళిపోండి. అందుకు ముసల్మానులు మేము సామ్రాజ్యాలను స్థాపించడం కోసం రాలేదు. మేము కేవలం పరలోక జీవితంను పరమార్థం చేసుకోవడం కోసం ఇక్కడి వచ్చాము అని సమాధానం ఇచ్చారు. అందుకు రుస్తుం తన ఆస్థానంలోకి చర్చించుకోవడానికి రాయబారులను పంపించండి అని సందేశాన్ని పంపించాడు. రుస్తుం ఆస్థానంలో చాలా విలువైన, ఖరీదైన నేల దుప్పట్లను పరిచారు. పూర్తి స్థాయిలో అంగరంగ వైభవముగా అలకరించడం జరిగింది. రుస్తుం కొరకు బంగారపు సింహాసన్నాన్ని ఏర్పాటు చేయడమైనది. దానిపై మందపు దుప్పటిని పర్చడం జరిగింది. అంతేగాకా బంగారపు దారాలతో తయారు చేయబడిన మెత్తలను వాటిపై అమర్చారు. చాలా అందంగా

అలంకరించారు. ముసల్మానుల వైపు నుండి ముందుగా హజ్రత్ రబిఇ బిన్ ఆమిర్ వెళ్ళారు. వారు రుస్తుం వైపు తన బర్చీ సహాయంతో చిన్న చిన్న అడుగులు వేసుకుంటూ ముందుకు కదిలారు. ఫలితముగా బర్చీ వలన నేలపై పేర్చిన మందపాటి దుప్పటికి రంధ్రాలు పడి అందులో నుండి దూది పైకి రాసాగింది. ఆ తరువాత నేరుగా రుస్తుం ముందుకు వెళ్ళి తన బర్చీని ఆ నేల దుప్పటిపై బలంగా గ్రుచ్చి వారు కూడ నేలపై కూర్చున్నారు. ఆపై హజ్రత్ రబిఅ కూడ మూడు విషయాలను వివరించారు. మీరు ఇస్లాంను స్వీకరించండి, మేము మిమ్ములను వెంటాడడం వదిలి వేస్తాము. ఇక మీ దేశంతో మాకు ఎలాంటి శత్రుత్వం ఉండదు. ఆ తరువాత మీరే మీ దేశాన్ని పాలించుకోండి. లేదా మీరు మాకు జిజియా చెల్లించండి, మేము మీ దేశాన్ని రక్షిస్తాము. మీరు జిజియాను చెల్లించండి మిమ్ములను మేము కాపాడుతాము. ఒకవేళ మీకు ఈ సలహాలు నచ్చనిచో నాలుగో రోజు మీతో యుద్ధం జరుగుతుంది. ఆ మూడు రోజులలో మా వైపు నుండి యుద్ధం ప్రారంభించడం జరుగదు. నాలుగో రోజు మాత్రం తప్పకుండా యుద్ధం జరుగుతుంది కాని, అంతకు ముందు మూడు రోజులు మాత్రం మా వైపు నుండి యుద్ధం జరుగదు. ఒకవేళ మీరు యుద్ధాన్ని ప్రారంభించినచో మేము కూడ తప్పకుండా యుద్ధం చేస్తాము. మరుసటి రోజు హజ్రత్ సఅద్ హుజైఫా బిన్ మోహ్సిన్ ను రాయబారిగా పంపించారు. వారు కూడ హజ్రత్ రబిఅ ప్రస్తావించిన మూడు విషయాలను ప్రస్తావించుతూ వచ్చారు. మూడవ రోజు హజ్రత్ ముఘీరహ్ బిన్ షోఅబ్ రాయబారిగా వెళ్ళారు. వారు కూడ తమ కంటే ముందు రాయబారుల వలే ఇస్లాంను స్వీకరించమని, జిజియాను చెల్లించమని, లేనిచో యుద్ధం జరుగుననే విషయాలను ప్రస్తావించగా, అందుకు రుస్తుం అలాగైనచో ఇక తప్పకుండా యుద్ధం జరుగుతుంది అని సమాధానం ఇచ్చాడు. అందుకు హజ్రత్ ముఘీరహ్ మాలో ఎవరు చనిపోయినా స్వర్గానికి వెళ్ళుతారు, కాని మీలో ఎవరు చనిపోయినా వారు నరకానికి వెళ్ళుతారు, మాలో ప్రాణాలతో ఉన్నవారు తప్పకుండా మీపై విజయాన్ని సాధిస్తారు అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ముఘీరహ్ ప్రస్తావనను విన్న తరువాత రుస్తుం చాలా ఆగ్రహానికి గురై ఎంతో ఆవేశంతో సూర్యుడి ప్రమాణం! రేపు సాయంత్రం కాకముందే మేము మీ అందరిని నరికిపోగులు వేస్తాము అని శపథం చేశాడు.

హజ్రత్ ముఘీరహ్ తరువాత కూడ మరికొందరు విజ్ఞులను హజ్రత్ సఅద్ రుస్తుం ఆస్థానానికి పంపించారు. వారందరు సాయంత్రానికి తిరిగి వచ్చారు. ముస్లిములు యుద్ధమునకు తమ తమ స్థానాలను ఆక్రమించుకోవాలని హజ్రత్ సాద్ ఆదేశించారు. అనంతరం నదిని దాటి వచ్చే బాధ్యత మీదే అని ఈరానీయులకు సందేశము పంపించారు. వంతెనను ముస్లిములు ఆక్రమించుకొని ఉన్నారు. కావున ఈరానీయులకు మరో చోట అనగా మొత్తం అతీఖ్ నదీపై వంతెన నిర్మించుకోవలసి వచ్చింది. వంతెనను దాటుతు రేపు మనము ముస్లిములను ముక్కలు ముక్కలుగా నరికి వేస్తామని రుస్తుం ప్రగాల్భాలు పలికాడు. అల్లాహ్ కోరినచో అని ఒక వ్యక్తి అనెను. అతనికి బహుశా అల్లాహ్‌పై కూడ నమ్మకముండెనని అతని సహచరులలో ఒకరన్నారు. అల్లాహ్ ఇష్టపడకున్నను మనము ముస్లిములను నరికి వేయుదుమని రుస్తుం అన్నాడు. నవూజుబిల్లాహ్. ముస్లిములు తమ వరుసలను క్రమబద్ధీకరించుకున్నారు. సాద్‌కు పుండ్లు అయినవి. వారు అనారోగ్యానికి గురి కావడం వలన పుండ్లు అయినవి. వారు షయాటీకా వ్యాధి వలన సరిగా కూర్చోలేక పోతున్నారు. వారు తమ యదను క్రిందికి చేసుకొని పడుకున్నారు. వారు తమ యద క్రింద మెత్త పట్టుకొనేవారు. దాని సహాయముతో వారు భవనముపై నుంచి అనగా వృక్షముపై ఏర్పాటు చేసిన మిద్దెపై నుండి సైన్యమును పర్యవేక్షిస్తుండేవారు. ఖాలిద్ బిన్ అరఫ్తను తనకు బదులు ఉపసైన్యాధికారిగా నియమించారు. హజ్రత్ సాద్ ముస్లిములను సంబోధిస్తు వారిని యుద్ధమునకు ప్రేరేపించారు. విజయము గూర్చి అల్లాహ్ వాగ్దానమును గుర్తు చేయించారు.

పారసీకుల సైన్యములు అతీఖ్ నది ఒడ్డున ఉన్నది. అతీఖ్ నది కూడ ఫరాత్ నది నుండి వెలువడినదే. ముస్లిముల సైన్యములు కూదేస్ గోడ మరియు కందకాల వెంట ఉన్నది. కూదేస్ అనేది ఖాదిసియాకు సమీపములో ఉన్నటు వంటి ఒక ప్రాంతము. ఇది అతీఖ్ నది నుండి ఒక కిలో మీటరు దూరంలో ఉన్నది. ఈరానీ సైనికులలో 30 వేల మంది యుద్ధం నుండి పారిపోకూడదని తమను తాము గొలుసులతో బంధించుకున్నారు. అనగా ఎవరికి పారిపోవుటకు అవకాశము లభించకూడదని వారు పరస్పరం గొలుసులతో బంధించుకున్నారు. అన్ఫాల్ అధ్యాయమును పఠించాలని హజ్రత్ సాద్ ముస్లిములను ఆదేశించారు. పఠించిన తర్వాత ముస్లిములుకు తృప్తి కల్గింది. జోహర్ నమాజ్ తర్వాత ముస్లిములు – పారసీకుల మధ్య యుద్ధము మొదలైనది. వారు ముస్లిములకు చాలా నష్టము కలిగించారు. హజ్రత్ ఆసిమ్, బనూ తమీమ్ తెగ విల్లుకారులను పిలిపించి ఏనుగులపై కూర్చున్న సైనికులపై దాడి చేయమని సూచించారు. ఏనుగుల వెనుక వైపు నుండి వాటి వద్దకు చేరుకొని వారి పల్లకీలను కోసివేయాలని వీరులైన ముస్లిం సైనికులకు సూచించారు. ఫలితముగా ఒక్క ఏనుగుపై కూడ సైనికులు గాని, సామాగ్రి గాని లేకుండా క్రింద పడిపోయారు, పోయాయి. సూర్యాస్తమయం తర్వాత కూడ యుద్ధము కొనసాగినది. మొదటి రోజు బనూ అసద్ తెగలోని ఐదు వందల మంది ముస్లిములు అమరులైనారు. ఈ రోజును అర్మాస్ రోజు అని అంటారు. మరుసటి రోజు హజ్రత్ సాద్ తెల్లారిన తర్వాత అమరులందరిని సమాధి చేశారు. చికిత్స నిమిత్తం క్షతగాత్రులను స్త్రీలకు అప్పగించారు. ఇంతలోనే సిరియా నుండి ముస్లిములకు మరికొంత సహాయ సైన్యం అందినది.

హజ్రత్ హాషిమ్ బిన్ అత్బ బిన్ అబీ వఖ్ఖాస్ ఈ సహాయ సైన్యమునకు అధ్యక్షులుగా కొనసాగారు. దాని ముందటి భాగమునకు హజ్రత్ ఖాఖా బిన్ అమర్ అధ్యక్షులుగా ఉన్నారు. ఖాఖా చాలా వేగంగా ప్రయాణము ముగించుకొని అఘ్వాస్ ఉదయమున ఇరాఖ్ సైన్యములో చేరుకున్నారు. ఖాఖా ఎంతో చాకచక్యంగా వ్యవహరిస్తు తమ సైన్యమును పది పది మంది సైనికుల గ్రూపులుగా ఏర్పాటు చేశారు. వీరు పరస్పరం కొంత కొంత దూరములో ముందుకు వెళుతున్నారు. వంతుల వారీగా పది పది మందితో కూడిన ఒక్కొక్క గ్రూపు ఇస్లామీ సైన్యములో చేరుతుండెను. ఒక్క బృందము చేరుకోగానే అల్లాహు అక్బర్ అని నినాదము చేసేవారు. ఇస్లామీ సైన్యముకు వరుసగా సైనిక సహాయం అందుతున్నదని భావించసాగారు. హజ్రత్ ఖాఖా స్వయంగా మొదటి భాగములోనే చేరుకున్నారు. చేరుకోగానే ముస్లిములకు సలాం చేశారు. సైన్యము చేరుకున్న శుభవార్త అందించారు. ఓ ప్రజలారా! నేను చేస్తున్నట్లు మీరు చేయండని అన్నారు. ఇలా చెప్పి వారు శత్రు సైనికులను ఒంటరి పోరాటానికి ఆహ్వానించారు. ఇది విని బహ్మన్ జాజ్వియ పోటీకి ముందుకు వచ్చెను. ఇద్దరు పోరాడారు. హజ్రత్ ఖాఖా అతణ్ణి హత మార్చారు. బహ్మన్ జాజ్వియ హత్య మరియు ముస్లిముల సైనిక సహాయము వలన ముస్లిములు చాలా ఆనందముతో ఉన్నారు. హజ్రత్ ఖాఖ గురించి హజ్రత్ అబూబకర్ ఇట్లు వ్యాఖ్యానించారు. ఇటువంటి వ్యక్తులు ఎదురు పడినప్పుడు శత్రు సైన్యము ఓటమికి గురవుతుంది.

ఆ రోజు ఈరానీయులు తమ ఏనుగులతో యుద్ధము చేయలేకపోయారు. ఎందుకనగా వారి పల్లకీలు నిన్ననే విరిగి పోయాయి. కావున వారు ఉదయం నుండే వాటిని మరమ్మతు చేయుటలో నిమగ్నమై ఉన్నారు. ముస్లిములు మరో ఎత్తుగడ వేస్తూ తమ ఒంటెలకు ఊయలు తొడిగించారు. కావున ఒంటెలు భారీగా కనిపించసాగెను. ఈ ఒంటెలు ఎక్కడికి వెళ్లినను నిన్న ముస్లిముల గుర్రాలు భయపడి పరుగెత్తినట్లు నేడు ఈరానీయుల గుర్రాలు భయపడి పరుగెత్త సాగెను. ఉదయం నుండి మధ్యాహ్నము వరకు ఇద్దరు గుర్రములపై వున్న సైనికులు మాత్రమే దాడి చేసుకున్నారు. మధ్యాహ్నం తర్వాత యుద్ధము పూర్తి స్థాయిలో మొదలైనది, అది అర్ధ రాత్రి వరకు కొనసాగినది. ఈ రెండవ రోజు అఘ్వాస్ యుద్ధము అనబడుతుంది. నేటి రోజు ముస్లిములకు సానుకూలంగా వుండెను. ముస్లిముల అమరుల సంఖ్య రెండు వేలకు చేరుకున్నది. 10 వేల మంది ఈరానీ సైనికులు హతమైనారు. ముస్లిములు తమ అమరులను సమాధి చేస్తూ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్త్రీలకు అప్పగించసాగారు. కానీ హతమైన ఈరానీయుల శవములు రణరంగములో అలాగే పడి ఉన్నాయి. ఆ రోజు రాత్రి ఈరానీలు తమ ఏనుగుల పల్లకీలు మరమ్మతు చేసుకుంటున్నారు. పాదా ధళం ఏనుగుల రక్షణ కొరకు

నియమించబడింది. కాని మొదటి రోజు సృష్టించిన భీభత్సము నేడు ఆ ఏనుగులు సృష్టించలేక పోయాయి. ఈరానీయుల తెల్ల ఏనుగుల నుండి తనను రక్షించాలని హ్జ్రత్ సాద్ హ్జ్రత్ ఖాఖా, హ్జ్రత్ ఆసిమ్‌కు సందేశము పంపారు. కనుక హ్జ్రత్ ఖాఖా, హ్జ్రత్ ఆసిమ్ దానిపై దాడి చేసి దాని రెండు కండ్లలో బర్ఛీలు గుచ్చారు. తద్వారా అది భయపడి తనపై వున్న సైనికుణ్ణి క్రింద పడవేసింది. అనంతరం దాని తొండెంను కోసివేసి దానిపై బాణములతో దాడి చేసి అది క్రింద పడేలా చేశారు. అనంతరం ఇతర ముస్లిములు మరో ఏనుగు కండ్లలలో బర్ఛీలు విసిరారు. అది పారిపోతూ ముస్లిముల సైన్యములోకి వచ్చినప్పుడు ముస్లిములు దానికి బర్ఛీలు గుచ్చేవారు. ఈరానీల సైన్యములోకి వెళ్ళినప్పుడు వారు కూడ బర్ఛీలు గుచ్చేవారు. అజ్రబ్ అనబడే ఆ ఏనుగు చివరికి అతీఖ్ నది వైపు పారిపోయింది. దానిని చూసిన ఇతర ఏనుగులు కూడ దాని వెనుక పరుగెత్తుకంటూ వెళ్లి నదిలో దునికి తమపై వున్న సైనికునితో సహా మృతి చెందాయి. సాయంత్రం వరకు ఈ యుద్ధము కొనసాగినది. దీనిని అమాస్ యుద్ధమంటారు.

ఇషా నమాజ్ తర్వాత మరల భీకర యుద్ధము మొదలైనది. కుమ్మరుల దుకాణములలో ఇనుప కడ్డీలు కోయబడుతున్నట్లు అప్పుడు ఖడ్గముల శబ్దము వినిపించ సాగెను. రాత్రియంతయు హ్జ్రత్ సాద్ జాగారము చేస్తూ అల్లాహ్ తఆలా ఆస్థానములో ప్రార్థనలు చేయుటలో నిమగ్నమై పోయారు. అరబ్బులు అరబ్బేతరులు ఇటువంటి సంఘటనను ఎన్నడు చూడలేదు. తెల్లవారేసరికి ముస్లిముల ఉత్సాహము, స్ఫూర్తి అలాగే ఉన్నది. వారు విజేయులైనారు. ఈ రాత్రి తర్వాత వచ్చిన పగలు అందరు అలసటకు గురైనారు. ఎందుకనగా వారు రాత్రంత నిద్ర పోలేదు. ఈ రాత్రిని లైలతుల్ హరీర్ అంటారు. ఈ నామకరణానికి కారణం ఆ రాత్రి మొత్తం ముస్లిములు పరస్పరం మాట్లాడుకోకుండా గుసగుసలు చేసుకోవడమే. హరీర్ అనగా బాణము విసిరినప్పుడు విల్లు నుండి చిన్నగా వెలువడే శబ్దము లేదా గిర్ని నడుస్తున్నప్పుడు వచ్చే చిన్న శబ్దము. తబ్రిలో కూడ లైలతుత్ హరీర్ అను నామకరణమునకు కారణము ఇట్లు వ్రాసి వున్నది. ఆ రోజు రాత్రి మొదటి నుండి ఉదయం వరకు ముస్లిములు చాలా వీరత్వముతో యుద్ధము చేశారు. వారు గట్టిగా మాట్లాడు కొకుండా గుసగుసలాడుకున్నారు. కావున ఆ రాత్రిని లైలతుల్ హరీర్ అని అంటారు. ఇలా నాలుగవ ఉదయం మధ్యాహ్నము వరకు యుద్ధము కొనసాగెను. ఈరానీలు ఓటిమికి గురవుతున్నారు. అనంతరం రుస్తుంపై దాడి చేయబడెను. అతడు అతీఖ్ నది వైపు పారిపోయెను. అతడు నదిలో దూకినప్పుడు అతనిని హిలాల్ నామము గల ముస్లిం పట్టుకొనెను. అతణ్ణి ఒడ్డుకు గుంజుకొచ్చి హత్య చేసెను. నేను రుస్తుంను హత్య చేశాను, నా వద్దకు రాగలరని ఆ ముస్లిం ప్రకటించెను. కావున ముస్లిములు అతని చుట్టు చేరుకొని అల్లాహు అక్బర్ అని నినాదాలు చేశారు. రుస్తుం హతమైన విషయము తెలుసుకొని పారసీకులు ఓటమి చవి చూసి పారిపోయారు. ముస్లిములు వారిని వెంబడించి హతమమార్చినారు. చాలా మందిని బంధించారు. ఈ రోజును ఖాద్‌సియహ్ అంటారు. హ్జ్రత్ ఉమర్ ప్రతి రోజు ఉదయం మైదానము నుండి బయటికి వచ్చే వాహన సవారులను ఖాద్‌సియహ్ యుద్ధము గురించి అడిగి తెలుసుకునేవారు. యుద్ధము గెలిచిన శుభవార్త తెచ్చిన దూత అల్లాహ్ అన్యారాధకులను ఓడించెనని ప్రకటించినప్పుడు హ్జ్రత్ ఉమర్ పరుగెత్తుకుంటూ వచ్చి వార్తలు తెలుసుకొసాగారు. దూత తమ ఒంటెపై కూర్చొని ఉన్నాడు. అతనికి హ్జ్రత్ ఉమర్ ఎవరో తెలియదు. ఆ దూత మదీనాకు చేరుకున్నప్పుడు ప్రజలు హ్జ్రత్ ఉమర్‌ను అమీరుల్ మోమినీన్ అంటు, సలాం చేస్తున్నప్పుడు మీరు అమీరుల్ ముమినీన్ అని నాకు ఎందుకు చెప్పలేదని ఆ దూత హ్జ్రత్ ఉమర్‌ను అడిగెను. ఓ నా సోదరుడా! దాని అవసరం లేదని హ్జ్రత్ ఉమర్ బదులిచ్చారు.

సారాంశమేమనగా విజయ వార్త అందిన తర్వాత హ్జ్రత్ ఉమర్ సమావేశములో విజయ వార్త చదివి వినిపించారు. అనంతరం ఒక ప్రభావవంతమైన ఉపన్యాసము చేశారు. సైన్యము అక్కడే వుండాలని మరల వరుస క్రమంలో నిలబడాలని, ఇంకా ఇతర సంస్కరణ అంశముల గురించి హ్జ్రత్ ఉమర్ ఆదేశాలు పంపించారు. హ్జ్రత్ సాద్ ఖిలాఫత్ నుండి మార్గదర్శనము కోరుతు ఇట్లు వేడుకున్నారు. ఇంతకు ముందు ముస్లిములతో శాంతి ఒప్పందము కుదుర్చుకున్న చాలా మంది మరల ఈరానీల తరపున ఖాద్‌సియహ్ యుద్ధములో పాల్గొన్నారు. వారిని బలవంతముగా ఈరానీ ప్రభుత్వము చేర్చుకున్నది. వారు తమ ఇష్టపూర్వకంగా పాల్గొనలేదు. తప్పని పరిస్థితులలో పాల్గొన్నారు. వారు చెప్తున్నది నిజమే. ఎందుకనగా చాలా మంది ఈ ప్రాంతములో యుద్ధము జరుగుతున్నందున శత్రు ప్రాంతములోకి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ విషయముల గురించి నిర్ణయము తీసుకొనుటకు హ్జ్రత్ ఉమర్ మదీనాలో మజ్లిసె శూరాను నిర్వహించారు. తీర్మాణించబడిన తర్వాత ఇట్లు సందేశము పంపించారు. ముస్లిములతో ఒప్పందము కుదుర్చుకున్న తర్వాత తమ ఒప్పందములను పాటించి శత్రు ప్రాంతములోకి వెళ్లని వారి ఒప్పందములను విశ్వాసముతో గౌరవించబడును. ముస్లిములతో ఒప్పందము చేసుకోకున్నను తమ ప్రాంతములోనే వుంటూ శత్రువుల వైపు వెళ్లి మీకు పోటీగా యుద్ధములో పాల్గొనని వారితో సైతం ఒప్పందము కుదుర్చుకున్నవారితో వ్యవహరించబడినట్లే వ్యవహరించవలెను. ఈరానీ ప్రభుత్వము బలవంతముగా సైన్యములో తమను చేర్చుకున్నారని చెప్పేవారితో కూడ ముస్లిములు మంచిగా వ్యవహరించవలెను. వారిని నిందించ కూడదు. కాని తమను బలవంతంగా చేర్చుకున్నారని అబద్ధము చెప్తున్న వారు అనగా శత్రువులతో కలిసి క్రియాశీలకంగా పాల్గొన్న వారి గత ఒప్పందము రద్దు అయినది. ఎందుకనగా వారు శత్రువులకు సహకరించారు. వారితో మరల సంధి కుదుర్చుకోవలెను లేదా వారిని శాంతి వున్న ప్రాంతానికి పంపి వేయవలెను. అనగా వారితో మరల ఒప్పందము కుదుర్చుకొని అక్కడి నుండి వారిని పంపవలెను. వారు తమకు ఇష్టమున్న ప్రాంతానికి వెళ్లిపోవచ్చును. ఒప్పందము చేసుకోకుండా శత్రువుల ప్రాంతమునకు చేరుకొని మీకు వ్యతిరేకంగా యుద్ధములో పాల్గొన్నవారితో సైతం మీరు సముచితంగా భావించినచో వారిని కూడ పిలిపించుకొని పన్ను చెల్లించాలని చెప్పండి. సాధ్యమైనంత వరకు మృదువుగా వ్యవహరించవలెను. మీరు మీ ప్రాంతములోనే వుండండి. మీరు పిలిపించుకోవద్దని భావించిన వారు మీకు విరుద్ధంగా యుద్ధమునకు పాల్పడుతున్న వారితో మీరు యుద్ధము కొనసాగించండి. వారు యుద్ధము చేసినంత వరకు మీరు కూడ యుద్ధము చేయండి. కాని శత్రువులతో కలిసిపోయినను యుద్ధము చేయనిచో మీరు కూడ వారిని వదిలి పెట్టండి.

ఈ ఆదేశములు చాలా ప్రయోజనకరమైనవిగా రుజువయ్యెను. చుట్టుప్రక్కల ప్రజలు తిరిగి వచ్చి తమ భూములలో నివాసము ఏర్పచుకున్నారు. గొప్ప ప్రోత్సాహమునకు ఇదొక మంచి ఉదాహరణ. తమ ఒప్పందములను విస్మరించి శత్రువులతో కలిసిపోయిన వారిని కూడ తమ భూములలో నివాసముండ వచ్చునని పిలిపించుకొనుట ఒక మహా గొప్ప సాహసం. ఇటువంటి ఈరానీలను పిలిపించుకోవాలా వద్దా, వారి భూములను ముస్లిములలో పంచి పెంటవచ్చుననే స్వేచ్ఛ మదీనా మజ్లిసె శూరా వారికి కల్పించెను. ఇటువంటి ప్రమాద సమయములో వాగ్దాన భంగమునకు పాల్పడిన వారిని తిరిగి ఆహ్వానించారు. వారి భూములపై సాధారణ భూముల కంటే




**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ఎక్కువ పన్ను విధించారు. ఒక్కటే నిబంధన వుండెను. సరే మీరు వాగ్దాన భంగము చేశారు. కాని మీరు తమ భూములలో నావిసముంటూ ఇతరుల కంటే ఎక్కువ పన్ను చెల్లించండి భూముల యజమానులుగా నిస్సందేహంగా మీరే ఉంటారని తెలిపారు. ఇరాక్ విజయములలో ఈ యుద్ధమునకు ప్రత్యేక స్థానము గలదు. ముస్లిం సైనికులు భయంకరమైన ప్రతికూల పరిస్థితులలో ధైర్య సాహసాలతో పోటీపడ్డారు. ఖిలాఫత్ ద్వారా ప్రజలకు వేతనములు నిర్ణయించబడినప్పుడు ఖాద్సియహ్‌లో పాల్గొనుటను కూడ ఒక గౌరవముగా భావించబడెను. ఖాద్సియహ్‌లో పాల్గొన్న వారికి హజ్రత్ ఉమర్ అధిక వేతనములు నిర్ణయించారు. (తారీఖే ఇస్లాం, బ ఎహద్ హజ్రత్ ఉమర్ రజి యల్లాహు అన్హు ముకర్రం సయ్యద్ మీర్ మహమూద్ అహ్మద్ నాసిర్ గారు పుట 91-95) ( అల్ కామిల్ ఫిత్తారీఖ్ సంపుటి 2, పుట 301-303 , దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2006)( అల్ ఫారూఖ్ షబ్లి నుఅమాని, పుట 84 89, ఇదారతుల్ ఇస్లామియాత్ 2004) (తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 435-436, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) ( తారీఖే తబ్రీ అనువాదం సంపుటి 2, భాగం 2, పుట 263, 310, 325, నఫీస్ అకాడమి కరాచి 2004)( ముఅజుముల్ బల్దాన్ సంపుటి 4, పుట 94, 356) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట267).

ఖాద్సియహ్ యుద్ధమును ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ చేసిన ప్రసంగములోని కొంత భాగమును నేను వినిపిస్తున్నాను: హజ్రత్ ఉమర్ కాలములో ఖుస్రు పర్వేజ్ మునవడు (పోతా) యజ్‌ద్‌జర్‌ద్ పట్టాభిషేకం తర్వాత ఇరాక్‌లో ముస్లిములకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున యుద్ధ సన్నాహాలు మొదలైనవి. కావున వారితో పోటీ పడుటకు హజ్రత్ సాద్ బిన్ అబి వఖ్ఖాస్ నాయకత్వములో హజ్రత్ ఉమర్ ఒక సైన్యమును పంపించారు. హజ్రత్ సాద్ యుద్ధము కొరకు ఖాద్సియహ్ మైదానమును ఎన్నుకున్నారు. హజ్రత్ ఉమర్‌కు ఈ ప్రాంతపు పటము పంపించారు. ఈ ప్రాంతమును హజ్రత్ ఉమర్ చాలా అనుకూలమైనదిగా భావించారు. కాని ఈరాన్ చక్రవర్తితో యుద్ధము చేయకముందే ఒక బృందమును ఈరాన్ చక్రవర్తి వద్దకు పంపి ఇస్లాం స్వీకరించాలని ఆహ్వానించవలెనని ఆదేశించారు. కావున ఈ ఆదేశము అందిన తర్వాత వారొక బృదంమును యజ్‌ద్ జర్‌ద్ వద్దకు పంపించారు. ఈ బృందము ఈరాన్ చక్రవర్తి ఆస్థానమునకు చేరుకున్నప్పుడు ఈరాన్ చక్రవర్తి తమ వ్యాఖ్యాతతో వీరు ఎందుకు వచ్చారో, వీరెందుకు మన దేశములో పీడనము సృష్టిస్తున్నారో అడగమని అనెను. అతడు ప్రశ్నించినప్పుడు బృంద అధ్యక్షులైన హజ్రత్ నూమాన్ బిన్ మఖ్రిన్ నిలబడి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆవతరణ ఉద్దేశమును వివరిస్తు ఇట్లన్నారు: ఇస్లాంను వ్యాపింపజేయాలని, ప్రపంచ వాసులందరిని సత్యమైన ధర్మములో చేరుటకు ఆహ్వానించాలని మేము ఆదేశించబడ్డాము. ఈ ఆదేశము మేరకు మేము మీ వద్దకు చేరుకున్నాము. ఇస్లాంలో ప్రవేశించాలని మేము తమరిని ఆహ్వానిస్తున్నాము. ఈ సమాధానముతో యజ్‌ద్ జర్‌ద్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యెను. అతడిట్లనెను. మీరు పశువుల వలె, నిర్జీవమైన జాతి ప్రజలు. ఆకలి, పేదరికం వలన మీరు ఈ దాడి చేస్తున్నచో మీ జీవితము సంతృప్తికరంగా గడుపుటకు సరిపడునంత ఆహార ధాన్యములు మీకు అందిస్తాను. ఇలాగే మీరు ధరించుటకు దుస్తులు ఇస్తాను. మీరు ఈ వస్తువులను తీసుకొని మీ దేశానికి తిరిగి వెళ్లిపోండి. మాతో యుద్ధము చేసి తమ ప్రాణాలను ఎందుకు పోగొట్టుకుంటారు. అతడు తన మాట ముగించుకున్న తర్వాత ఇస్లామీయ బృందము తరపున హజ్రత్ ముఘీరహ్ బిన్ జరారహ్ నిలబడి ఇట్లన్నారు: మీరు మా గురించి చెప్పినదంతా పూర్తిగా వాస్తవమే. నిజంగానే మాది ఒక పశువుల వలె, నిర్జీవమైన జాతి. మేము సర్పములు, తేళ్ళు, గొళ్ళమామలు, బల్లులను కూడ తినేవారము. కాని అల్లాహ్ తఆలా మమ్ములను కరుణించాడు. అతడు తన ప్రవక్తను మా సన్మార్గము కొరకు పంపాడు. మేము అతణ్ణి విశ్వసించాము, అతని మాటలను ఆచరించాము. ఫలితముగా ఇప్పుడు మాలో ఒక విప్లవము ఏర్పడినది. మీరు ప్రస్తావించిన దుష్టత్వములు ఇప్పుడు మాలో లేవు. ఇప్పుడు మేము ఎలాంటి దురాశకు లోనయ్యే పరిస్థితి లేదు. మీతో మా యుద్ధము మొదలైనది. ఇప్పుడు దీని తీర్పు రణరంగములోనే వెలువడును. మీరు మా ఆహ్వానమును తిరస్కరిస్తు యుద్ధమునే కోరుకుంటున్నచో సరే, మేము కూడ యుద్ధము చేయుదుము. ప్రాపంచిక ధనము, సామాగ్రి ఆశ చూపడంతో మేము యుద్ధమును వీడలేము. యజ్‌ద్ జర్‌ద్ ఈ విషయము వినగానే అతనికి మరింత కోపము వచ్చినది. వెళ్ళి మట్టితో నిండిన బస్త తీసుకొని రా అని అతను ఒక సేవకుడికి చెప్పెను. మట్టి బస్త రాగానే అతడు ఇస్లామీయ బృందపు నాయకుణ్ణి ముందుకు రమ్మని పిలిచెను. నువ్వు నా ప్రతిపాదనను తిరస్కరించినందున ఇప్పుడు మీకు ఈ మట్టి బస్త తప్ప మరేమి లభించదని బహుంకరించెను. ఆ అనుచరులు చాలా గంభీరంగా ముందుకు వచ్చి తమ తలను వంచారు. ఇంతకుముందు కూడ ప్రస్తావన వచ్చినది. కాని ఇక్కడ కొంత వివరంగా వుంది. తల వంచి మట్టి బస్తను తమ వీపున ఎత్తుకున్నారు. అనంతరం ఎగిరి గంతులేసి వేగంగా ఆస్థానము నుండి బయటికి వెళ్ళారు. అనంతరం గట్టిగా తమ సహచరులతో ఇలా అనుకున్నారు. నేడు ఈరాన్ చక్రవర్తి స్వయంగా తన స్వహస్తాలతో తమ దేశ మట్టిని మనకు అప్పగించాడు. చక్రవర్తి వారి ఈ నినాదం వినగానే వణుకసాగెను. పరుగెత్తి మట్టి బస్తను వారి నుండి తిరిగి తీసుకొని రమ్మని తమ దర్బారీలకు చెప్పారు. ఇది చాలా దుష్పరిణామం. ఎందుకనగా నేను నా హస్తముతో మన దేశ మట్టిని వారికి అప్పగించాను. కాని చివరికి వారు చెప్పినట్లే జరిగినది. కొన్ని సంవత్సరాల లోపు ఈరాన్ మొత్తం ముస్లిముల వశమయ్యెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు వ్రాసారు: ఈ అద్భుత మార్పు ముస్లిములలో ఎట్లు ఏర్పడినది. ఎందుకనగా పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు వారి ప్రవర్తనలు, వారి అలవాట్లలో ఒక విప్లవము సృష్టించెను. వారి నీచ జీవితమును అవి చంపివేసెను. వారిని మహా గొప్ప సద్గుణములు, అలవాట్ల స్థాయికి చేర్చెను. తద్వారా ఈ విప్లవము ఏర్పడినది. (తఫ్సీరే కబీర్ సంపుటి 6, పుట 204-205) కావున పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను అనుసరించినప్పుడే నిజమైన విప్లవములు సంభవించును. ఈ ప్రస్తావన ఇంకా కొనసాగును. ఇన్‌షాఅల్లాహ్. ---ఖుత్బా సానియా---

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి యల్లాహు తాలా అన్హు ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒకసారి కరువు వచ్చింది. ఆ కరువు సమయంలోని ఒక జుమాలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జుమా ప్రసంగం చేయుచుండగా, ఒక గ్రామీణుడు నిలబడి ఓ రసూలుల్లాహ్! జంతువులు మరణి స్తున్నాయి, భార్య పిల్లలు ఆకలితో అలమడిస్తున్నారు, మీరు మా కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయండి అని విన్నవించుకున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ రెండు చేతులను పైకి ఎత్తి దుఆ చేయసాగారు. అప్పటి పరిస్థితి ఎలా ఉన్నదనగా ఆకాశంలో ఎక్కడ కూడ చిన్న పాటి మబ్బులు లేకుండెను. కాని ఎవరి చేతిలో నా ప్రాణాలు ఉన్నవో అట్టి దేవుని ప్రమాణం! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చేతులను దుఆల నుండి క్రిందికి దించిన మరుక్షణమే మబ్బులు పర్వతాల వలే పరుగెత్తుకుంటూ రావడం కనిపించాయి.

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(జూన్ 8, 2015 సోమవారము )

హెంగ్రి నుండి వచ్చిన బృంద సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా భేటి.

తరువాత 7గంటల 15 నిమిషాలకు హెంగ్రీ నుండి వచ్చినటు వంటి సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకొను భాగ్యమును పొందారు.

హెంగ్రీ నుండి మొత్తం 21 సభ్యులతో కూడిన ఒక బృందం వచ్చినది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గరు బృంద సభ్యుల స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

హెంగ్రీకి చెందిన ఒక మిత్రుడు మేజి లాస్‌జలో గారు జల్సా సాలానాలో పాల్గొన్నారు. వారు పోలీస్ శాఖలోని వివిధ స్థాయిలో సేవలందించారు. ప్రస్తుతం వారు హెంగ్రీకి చెందిన ఒక విప్లవాత్మక ప్రదాని పేరున ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ఆ సంస్థ ద్వారా వారు మానవ సేవా కార్యాక్రమాలు చేస్తున్నారు. వారు క్రైస్తవులు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు:

చిన్నలు పెద్దలు ప్రతి ఒక్కరు మరొకరికి సలాంలు తెల్పుచున్నారు. ప్రేమాభిమానాలతో కలుస్తున్నారు. నాకు వారి భాషలు అర్థం కాలేదు, కాని వారి ముఖ హవాభావాలను చూసినచో వారు పరస్పరం ప్రేమానురాగాలను పంచుకుంటున్నారని అర్థమైంది. నేను అనేక దేశాలను పర్యటించారు. కాని తూర్పు నుండి పడమర వరకు ప్రయాణించిన కూడ ఇలాంటి అందమైన దృశ్యాన్ని ఎక్కడ చూడలేదు. నాపై ఈ జల్సా ఒక విచిత్రమైన ప్రభావాన్ని చూపింది. నిశ్చయముగా నేను నా పరిచయస్థులకు, మిత్రులకు అహ్మదీయుల ఈ వార్షిక జల్సాను గూర్చి తెలియజేస్తాను.

ఖలీఫతుల్ మసీహ్‌తో భేటి అయిన తరువాత వారు ఇలా తెలిపారు: నేను ఖలీఫ వద్ద కూర్చున్నంత సేపు వారి నుండి కాంతి కిరణాలు వెలువడుతూ నాలో ప్రవేశిస్తున్న అనుభూతిని పొందాను. అదే విధముగా ఖలీఫతుల్ మసీహ జల్సా ప్రంగణంలో ప్రసంగిస్తున్న సమయంలో కూడ హుజూర్ అన్వర్ కన్నులలో నుండి ఆ కాంతి కిరణాలు ప్రజలందరిపై పడుతున్న మరియు ప్రజలందరు ఖలీఫా ఆధీనంలో ఉన్న అనుభూతిని పొందాను.

మరల వారు ఇలా తెల్పినారు: ఇంత పెద్ద సంఖ్యలో ఇంత వటిష్టమైన విధానంతో నిర్వహించడం జల్సా చరిత్రలోనేఒక అద్భుత ఘట్టం, వర్ణణాతీతం.

హెంగ్రీ నుండి వచ్చిన ఒక క్రైస్తవ ఫాద్రి గాబర్ తామస్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు. వీరు గత సంవత్సరం కూడ జల్సాలో పాల్గొన్నారు. ఈ సంవత్సరము స్వయముగా వారే ఫోన్ చేసి ఈ సంవత్సరము మీ జల్సాలో నేను పాల్గొన వచ్చునా అని అడిగారు. మొత్తానికి వారు హుజూర్ అన్వర్‌ను కలిసినప్పుడు హుజూర్ అన్వర్ వారితో మీరు గడిచిన సంవత్సరము కూడ జల్సాలో పాల్గొన్నారు కదా! అని అడుగగా వారు చాలా ఆశ్చర్యపోయారు. ఆపై ఇలా అన్నారు. కొన్ని లక్షల మంది హుజూర్ అన్వర్‌ను కలుస్తుంటారు. అయినా కూడ వారు ఇంత మందిని ఎలా గుర్తుపెట్టుకుంటున్నారు అని ఆశ్చర్యాన్ని వెల్లడించారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించారు: మీ జల్సాలో నేను పాల్గొని నాలో ఉన్న విశ్వాసాన్ని తాజా చేసుకుంటున్నాను. మీరు ఎంతో ధైర్యముగా ప్రపంచంలో మత సామరస్యత కోసం, శాంతి స్థాపన కోసం అహర్నిశలు కృషి చేయుచున్నారు. మరల వారు ఇలా అన్నారు: హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నిన్న ఇచ్చి ఆంగ్ల ప్రసంగం మానవజాతి నశించకుండా కాపాడడమే గాకుండా మానవ శక్తులను కూడ కూడగట్టుటకు దోహద పడును.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: మేము ప్రపంచమంతట మానవ శక్తులను కూడగట్టుటకు ప్రయత్నిస్తున్నాము. మానవ శక్తులు ఏకమైనప్పుడే ప్రపంచంలో శాంతి సామరస్యములు, సోదరభావం ఏర్పడుతాయి. ప్రపంచము కూడ శాంతియుతముగా ఉంటుంది.

ఒక మహిళ ఒక నెల క్రితమే బైఅత్ చేసి అహ్మదీయ్యత్‌ను స్వీకరించారు. వారు కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. వారు తమను గూర్చి పరిచయం చేసుకుంటూ ఇలా అన్నారు: నేను స్కూల్ టీచర్‌గా పని చేస్తూనే ప్రస్తుతం ఆర్గానిక్ కెమిస్ట్రీలో పి ఎచ్ డి చేస్తున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు అల్లాహ్ తాలా మీకు శుభములు కల్గించుగాకా! మీ ఆకాంక్షలు నెరవేర్చు గాకా! అని దుఆ చేశారు.

హెంగ్రి బృందంలో ఒక అఫ్గాని సభ్యుడు అహ్మదీయేతరుడైన ముహమ్మద్ అజ్మల్ గారు కూడ పాల్గొన్నారు. వారికి కొన్ని రోజుల క్రితమే అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి తెలిసింది. వారు జల్సాలో పాల్గొన్న తరువాత తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: మీ జమాఅత్‌లో నాకు ముస్లిమేతర నడవడిక ఎక్కడ కూడ కనిపించలేదు. మీరు ప్రపంచానికి అందిస్తున్న ఇస్లాం చాలా ప్రియమైన ఇస్లాం ధర్మము. మీపై పాకిస్తాన్ మరియు ఇతర ముస్లిం దేశాలు అనవసరముగా దౌర్జన్యము చేస్తున్నాయి. నలువైపుల ప్రేమాభిమానాలను, సోదరభావాలను వ్యాపింప జేస్తున్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దరూద్‌ను కూడ పంపుచున్నారు. స్వచ్ఛమైన ఇస్లాం ధర్మమును మీరే నేర్పుచున్నారు.

హెంగ్రీ బృందములోనే యూద మతానికి చెందిన గాబుర్ పీటర్ గారు కూడ ఉన్నారు. వారు విద్యా శాఖలో పనిచేస్తున్నారు. వారు తమ అభ్రిపాయాలను ఈ విధముగా తెలిపారు: నేను జల్సాలో పాల్గొని నిజమైన ఇస్లాం బోధనలను విన్నాను. ఈ రోజు నా జీవితంలోనే ఒక ప్రత్యేకమైన రోజు. అహ్మదియ్య జమాఅత్ సభ్యులు అన్ని మతాల వారితో మాట్లాడుతుంటారు. అన్ని కులాల వారితో కలసి పని చేయుటకు ముందుకు వస్తుంది.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా అన్నారు: మనం అందరం మన మతాలన్నింటిని కలిపే విషయాలపై ఏకమవుదాం, అందరం కలసి మానవజాతిని గౌరవించుదాం, ఒకరం మరొకరిని గౌరవించుకుందాం.

వీరిని గూర్చి హెంగ్రీకి చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా తెలిపారు: వీరు జల్సాలో పాల్గొనుటకు ముందు యూద మతం ఆధారముగా ఇస్లాం ధర్మమును గూర్చి వీరితో చర్చించినప్పుడు వీరు ఆవేశానికి లోనై వితండ వాదం చేసేవారు. కాని హుజూర్ అన్వర్‌ను కలిసిన తరువాత మీరందరు అందరి ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు అనే నినాదాన్ని కేవలం విశ్వసించడమే గాకుండా ఈ నినాదంను అనుగుణముగా ఆచరిస్తుండడంను నేను చూస్తున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలిసిన తరువాత వారు వింత వాదం చేయడాన్నే వదిలి వేశారు. జల్సాకు ఆహ్వానించినందుకు వారు చాలా సార్లు కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా హెంగ్రీలో జమాఅత్‌కు ఎలాంటి సహాయం కావాలన్న తాను అందించుటకు సిద్ధముగా ఉన్నానని కూడ తెలిపారు.

మొరోతానియ దేశానికి చెందిన మన అహ్మదీయ మిత్రులు ప్రస్తుతం హెంగ్రీలోనే ఉంటున్నారు. కావున వారు కూడ ఈ హెంగ్రీ

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

బృందంతో కలసి వచ్చారు. వారు తమ అభిప్రాయమును ఈ విధముగా తెలిపారు: నేను హెంగ్రీకి ఒక విద్యార్థిగా వచ్చాను. అక్కడే స్థిరపడిపోయాను. అన్నంటికన్న ఎక్కువగా నాకు మనశ్శాంతిని చేకూర్చు విషయమేమనగా నేను అహ్మదియ్య జమాఅత్ సభ్యుడను. అహ్మదీయుడిని కావడం నిజముగా నా అదృష్టం. ఎంతో ఉన్నతమైన స్థానంలో ఉన్నాము. హుజూర్ అన్వర్‌ను చూడడం , హుజూర్ అన్వర్‌తో ముచ్చడించడం నిజంగా మేము ఎంతో అదృష్టవంతులం.

హెంగ్రీ నుండి వచ్చిన బృందంలో ఇస్మాయిల్ గారు అనే మరొక మిత్రుడు ఉన్నాడు. వాస్తవానికి వీరు బుకీనా ఫాసూకు చెందిన వారు కాని , హెంగ్రీలో నివాసం ఉంటున్నారు. కొంత కాలం క్రితమే వీరు బైఅత్ చేసి అహ్మదియ్య జమాఅత్‌లో చేరినారు. కాని సంప్రదింపుల నుండి దూరముగా ఉండే వారు. కాని కొంత మంది మిత్రుల ద్వారా వారిని సంప్రదించి వారిని జల్సాకు ఆహ్వానించడం జరిగింది. ఫలితముగా వారు తమ పిల్లలు మరియు అత్తగారితో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు హెంగ్రీ మహిళను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కూతుళ్ళు. కూతుళ్ళను ఇలా ఒంటరిగా ఇస్లామీయ సమావేశాలకు పంపించడం వారి భార్యకు ఇష్టం లేకుండెను. అందుకు ఆ మహిళ తన తల్లిని పిల్లలతో పాటు పంపించారు. కావున వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇస్మాయిల్ గారు తమ భేటిలో ఈ విధముగా తెలిపారు: అల్లాహ్ తాలా కృప వలన మరల నేను ఈ స్వచ్ఛమైన జమాఅత్‌తో అనుబంధాన్ని ఏర్పర్చుకున్నాను. ప్రాపంచిక మలినాల నుండి ఇతర ముస్లిం వర్గాల తగాదల నుండి నేను సురక్షితముగా ఉన్నాను.

హెంగ్రీ ముబల్లిఘ్ గారు ఈ విధముగా తెల్పినారు: పిల్లల అమ్మమ్మ అయినా మారోమి బార్ బాలా గారికి మార్గ మధ్యలో ఒకే జమాఅత్-ఒకే నాయకత్వం పై తయారు చేసిన డ్యాకుమెంట్రిని చూపించాము. ఆ డ్యాకుమెంట్రి వారిపై చాలా ప్రభావాన్ని చూపింది. జల్సా ప్రాంగణం చేరుకోవడానికి ముందే తన తలను కప్పుకోవడానికి ఏం తెచ్చుకోలేదని బాధపడ సాగింది. తోడు ఉన్న తోటి మహిళలను స్కార్ఫ్ అడుగగా, వారు ఆమేకు ఇచ్చారు. దానిని వారు జల్సాలో మరియు హుజూర్ అన్వర్‌తో భేటి అయిన సందర్భములో తలపై కప్పుకున్నారు.

హుజూర్ అన్వర్‌తో భేటి అయిన సందర్భములో వారు ఒకింత ఉద్వేగానికి లోనై ఏమి మాట్లాడలేక పోయారు. ఎంతో శాంతియుత, సామరస్యమైన వాతవరణంలో జరుగుచున్న జల్సాను చూసి దేవునికి చాలా కృతజ్ఞతలు తెలిపారు. మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడికి రావడం వలన నాకు పరిచయమైన ఈ జమాఅత్‌తోనే జీవితాంతం ఉండాలని మనస్సు కోరుకుటుంది.

హెంగ్రీ నుండి వచ్చిన బృంద సభ్యులతో భేటి 7 గంటల 30 నిమిషాల వరకు కొనసాగింది. చివరిలో బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో ఫోటో దిగారు. హుజూర్ అన్వర్ బృంద సభ్యులతో పెద్దవారికి పెన్నులు మరియు పిల్లలకు చాక్లెట్స్ పంచి పెట్టారు.

లటావియా నుండి వచ్చిన బృంద సభ్యులతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భేటి:

వారి తరువాత లటావియా నుండి వచ్చిన అతిథులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌ను కలుసుకోను భాగ్యమును పొందారు.

లటావియా నుండి గౌ॥ వాల్డిస్ స్టేనిన్స్ గారు తన శ్రీమతితో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు దేశ ప్రధాన మంత్రిగా మూడు సార్లు పోటి చేశారు. వారికి ఉన్నటు వంటి విద్య విజ్ఞానం మరియు వారు దేశానికి చేసిన సేవలను గుర్తించి వారిని గౌరవ వందనంతో సత్కరించారు కూడ. వీరు లటావియా దేశ కన్సర్‌వాటివ్ పార్టికి చేర్మన్‌గా కూడ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

వీరు సుమారు ఒక సంవత్సరం నుండి జమాఅత్ సభ్యులతో సంప్రదింపులు జరుపుతున్నారు. వీరికి గత 45 రోజుల క్రితం హుజూర్ అన్వర్ గారి ప్రసంగాల సంఘటిత పుస్తకంతో పాటు ఇతర జమాఅత్ పుస్తకాలను, లిటరెచర్‌ను బహుకరించినప్పుడు వారికి జమాఅత్‌గురించి అవగాహన ఏర్పడింది. వారు ఆ పుస్తకాలను చాలా త్వరగా పఠనం చేశారు. ఆపై స్వచ్ఛమైన ఇస్లాం సందేశం నేడు నాకు అందినది, ఇస్లాం బోధనలను చదివి నేను చాలా ప్రభావితుడిని అయ్యాను అని తమ అభిప్రాయమును వెల్లడించారు.

మరల వారు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో జల్సా ఏర్పాట్లన్నియు చాలా చక్కగా ఉన్నాయని, ప్రజలు ఎంతో అభిమానంతో కలిసారని, పరస్పరం సోదరభావంతో వ్యవహరించడను వంటి దృశ్యాలు కనిపించాయని తెలిపారు. అంతేగాకా ఇంత పెద్ద సంఖ్యలో జనాబా ఏకమైనప్పటికి ఎక్కడ కూడ పోలీసులు కనిపించకపోవడం ఆశ్చర్యమేసిందని, పన్నులన్ని ఒక పద్ధతి ప్రకారంగా కొనసాగుతున్నాయని, ఇలాంటి దృశ్యాలను తాను ఎక్కడ చూడలేదని తాను ఈ దృశ్యాలను చూసి ఆశ్చర్యపోతున్నారని తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు: వాస్తవానికి మనం అందరం మానవులం. కావున మనం పరస్పర విభేదాలను ప్రక్కన పెట్టి మానవజాతి మనుగడకు కృషిచేయవలెను. వివిధ మతాల మధ్యలో ఉన్నటు వంటి అందరికి ఆమోదయోగ్యమైన బోధనలపై అందరు ఏకం కావాలి.

అందుకు వారు " ప్రస్తుతం మా దేశం చాలా అప్పుల లోబిలో కూరుకపోయింది, దేశ ఆర్థిక వ్యవస్థ కూడ చాలా చిన్నాభిన్నమైనది, ఫలితముగా మేము సామంత ప్రజలుగా మారిపోయాము" అని విన్నవించుకున్నారు.

అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారితో ఇలా అన్నారు: ఆర్థిక వ్యవస్థ పురోగతి కొరకు మీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి " దా ఎకానమిక్ సిస్టమ్ ఆఫ్ ఇస్లాం" అనే పుస్తకాన్ని చదవండి, అదే విధముగా " ఇస్లామ్స్ రెస్పాన్స్ టూ కంటెంపరరీ ఇస్యూ " అనే పుస్తకాన్ని కూడ చదవండి అని సూచించారు.

మరల వారు హుజూర్ అన్వర్‌తో ఇలా విన్నవించుకున్నారు: "యూరప్ యూనియన్స్ వివిధ దేశల అభివృద్ధి కొరకు ప్రయత్నిస్తున్నారు గాని మా లటావియాదేశానికి ఎలాంటి సహాయ సహకారములు అందించడం లేదు. సోవియట్ యూనియన్స్‌తో మేము ఉన్నప్పుడు వారు మాకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేవారు. దేశాన్ని అభివృద్ధి చేయుటకు కృషి చేశారు, కాని యూరప్ యూనియన్స్‌లో చేరినప్పటి నుండి మాకు ఎలాంటి సహాయ సహకారములు అందడం లేదు, పైగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదు.

మరల గౌ॥ వాల్డిస్ స్టేనిన్స్ గారు ఈ విధముగా విన్నవించుకున్నారు: మా లటివియాలో దేశంలో అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారిని " విద్యా పరంగా యుఎన్ఐసిఈఎఫ్ మీకు సహకరిస్తుందా?" అని అడిగారు. అందుకు వారు ఆ సంస్థ తనకు నచ్చిన పరిశోధనలకే సహకరిస్తుంటుంది. మాది స్వతంత్ర దేశమే అయినను ఆచరణ విషయంలోకి వచ్చినచో మేము యురోపియన్ అధికారుల చేతులో బానిసలమే. ఈ పరిస్థితి నుండి మా దేశాన్ని బయటికి తీసుక రావడానికి నేను చాలా వరకు ప్రయత్నిస్తున్నాను.

అతని విన్నపంపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ సలహాను ఇచ్చారు: మీ దేశానికి సేవ చేయండి, మీ దేశాన్ని విద్యా రంగంలో ముందుగా తీసుకవచ్చి ఇలాంటి పరిస్థితుల నుండి బయటికి తీసుకరండి. ఖడ్గాల ద్వారా కాదు.

వారి శ్రీమతి ఇలా విన్నవించుకున్నారు: ఆమే కూడ డిప్లమెటిక్ సర్విస్ చేయుచున్నది. పైగా వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకం జీసెస్ ఇన్ ఇండియాను చదివారు. పైగా ఆ మహిళ కూడ హజ్రత్ ఏసుక్రీస్తూ కూడ మరణించినాడని విశ్వసిస్తున్నారు.

ఈ భేటి కార్యక్రమము 7గంటల 55 నిమిషాలకు ముగిసిపోయింది. ఆ తరువాత బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌తో కలసి గ్రూపు ఫోటో తీయించుకున్నారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 19, AUG 2021 Issue No. 33.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

రష్యా నుండి వచ్చిన అతిథుల బృందం హుజూర్ అన్వర్ అయ్యద హుల్లాహు తాలాతో భేటి:

ఆ తరువాత కార్యక్రమము మేరకు రష్యా నుండి వచ్చినటు వంటి బృంద సభ్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యారు. హుజూర్ అన్వర్ బృంద సభ్యుల స్థితిగతులను తెలుసుకున్నారు.

మాస్కో నుండి ఘస్సాన్ గారు తన భార్య మరియు కుమారుడైన అబ్దుల్లాహ్ ఖియాత్‌తో పాటు జల్సా సాలాన జర్మనీలో పాల్గొన్నారు. అదే విధముగా కజాన్ (తాతారుస్తాన్) నుండి గౌ॥గుల్నార్ గారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

అబ్దుల్లాహ్ ఖైత్ గారు ఈ విధముగా విన్నవించుకున్నారు: నేను ప్రస్తుతం హాలెండ్‌కు చెందిన ఒక విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తున్నాను. ఆర్కెటిక్ ఇంజనీయర్‌ను అవుచున్నాను. వీటికి తోడుగా ఆంగ్ల మరియు డచ్ భాషలను నేర్చుకుంటున్నాను. నిన్ననే నాకు బైఅత్ చేయు భాగ్యము లభించినది.

వీరి తండ్రి ఘస్సాన్ ఖైత్ గారు ఇలా విన్నవించుకున్నారు: మాస్కోలో జమాఅత్ సెంటర్ ఉన్నది. ప్రస్తుతం అది ఒక ఫ్లాట్‌లో ఉన్నది. ఆ ప్రాంతానికి ప్రజలు రాలేక పోవుచున్నారు. కావున ఇకపై ఒక విశాలమైన పెద్దదైన ప్రాంతంను మనం కొనుగోలు చేసినచో బాగుంటుంది.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారికి కొన్ని వ్యవస్థాగతమైన సూచనలు ఇచ్చారు: మీరు తిరిగి వెళ్ళిన తరువాత పూర్తి స్థాయిలో సమీక్ష జరిపించండి. అన్ని విధాలుగా అనువైన ప్రాంతాన్ని ఎంచుకోండి. అధిక ధరలో గాకుండా చూసుకోండి. నగరము నుండి బయట తీసుకోండి. మీరు వెళ్ళిన తరువాత పూర్తి స్థాయిలో సమీక్ష జరిపించండి, సాధ్యా అసాధ్యాలను మరియు చట్టపరమైన చర్యలను అన్నింటిని పరిగణలోకి తీసుకోండి. మీరు ఎక్కడ తీసుకోవాలనుకున్న ముందుగా ప్రధాన రహదారిని దృష్టియందుంచుకోండి, ప్రజా రవాణ సౌకర్యానికి అందుబాటులో ఉండునట్లు చూసుకోండి. ప్రజలు సులువుగా ఆ ప్రాంతానికి చేరుకునే విధముగా ఉండాలి. మంచినీళ్ళు, కరెంట్, ఫోన్ వంటి ప్రధాన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయా లేవా చూసుకోగలరు. అదే విధముగా భవనం నిర్మించడం ప్రయోజనకరమా? లేకా నిర్మించబడిన భవనాన్ని కొనుగోలు చేయడం ప్రయోజనకరమా? చూడండి.

అందుకు వారు ఈ విధముగా విన్నవించుకున్నారు: యూక్రేయిన్ సమస్య పరిష్కారం కానంత వరకు ఆయా ప్రాంతాల విలువలు రోజు రోజుకు తగ్గిపోతుంటాయి. యూక్రేయిన్ విషయంలో అమెరికా మరియు రష్యాల మధ్య ఒప్పందం కుదిరినచో మరల విలువలు పెరుగుతాయి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మీరు నిజం చెప్పారు అని అన్నారు.

కాజాన్ (తాతారుస్తాన్) నుండి విచ్చేసిన మహిళ అతిథురాలు గుల్నారా గారు ఇలా విన్నవించుకున్నారు: నేను 2007లో బైఅత్ చేశాను. ఈ మహిళ ముందుగా కాజాన్ ముబల్లిఘ్ గారి సలాంను హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌కు తెలియజేశారు. ఆపై వారి కుటుంబ సభ్యుల కొరకు దుఆకు అభ్యర్థించారు. ఆపై వారు " ఇక్కడి పరిస్థితులు చాలా బాగున్నాయి. నాకు చాలా ఆనందాన్నిచ్చాయి" అని తెలిపారు.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రష్యాలో జమాఅత్ ఇసుక వలే వ్యాపిస్తుందని చేసిన భవిష్యవాణి చేశారు. కావున అందుకు కదలికలు ప్రారంభమైనట్లు నాకు అనిపిస్తుంది. జమాఅత్ వ్యాప్తిచెందు సమయం ప్రారంభమైనది. ఆకాశంలో అహ్మదియ్యత్ యొక్క నక్షత్రము తమ పనులు ప్రారంభించాయి.

మరల వారు పదే పదే జల్సాలో పాల్గొనాలని నా మనస్సు ఉవ్విళ్ళు ఊరుతుందని విన్నవించుకోగా, అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తప్పకుండా రండి, పదే పదే రండి, యుకే జల్సా సాలానాలో కూడ పాల్గొనండి అని వారిని ప్రోత్సహించారు.

రష్యన్ బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌తో 8 గంటల 15 నిమిషాల వరకు భేటి కొనసాగింది. చివరికి బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో ఫోటో దిగే భాగ్యమును పొందారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంద సభ్యులకు పెన్నులను బహుమానంగా ఇచ్చారు.

అల్బానియా నుండి వచ్చిన బృందంతో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భేటి:

తరువాత కార్యక్రమమును అనుసరించి అల్బానియా దేశం నుండి వచ్చిన బృంద సభ్యులు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో భేటి అయ్యే భాగ్యమును పొందారు.

ఈ సంవత్సరము జల్సా సాలాన జర్మనీలో అల్బానీయా దేశం నుండి 16 మంది సభ్యులతో కూడిన ఒక బృందం వచ్చినది. వారిలో ఏడుగురు మహిళలు, ఒక బాలుడు కూడ ఉన్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంద సభ్యులను పరిచయం చేసుకొని వారి పరిస్థితులను గూర్చి తెలుసుకున్నారు.

బృంద సభ్యులలో ఒకరు తన గురించి ఈ విధముగా పరిచయం చేసుకున్నారు: తాను టీచర్‌గా కొనసాగుచున్నాను. మొదటి సారిగా జల్సాలో పాల్గొంటున్నాను. ఇక్కడ ఇలాంటి కార్యక్రమును నిర్వహిస్తున్నట్లు నేను అంచానా వేయలేక పోయాను. ఇక్కడ ఇంత పెద్ద సంఖ్యలో ఇంత పటిష్ట శాంతియుత వ్యవస్థను చూసి ఆశ్చర్యపోతున్నాను. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఏకమైనచో తగాదలు పెట్టుకుంటారు. కాని నేను మాత్రం ఇక్కడ ఎవరు కూడ ఎలాంటి తగాదలు పెట్టుకోవడంను చూడలేదు. నేను పురుషుల ప్రాంగణంలోకి వెళ్ళి చూశాను. మహిళ ప్రాంగణంలోకి వెళ్ళి చూశాను. ఎక్కడ కూడ తగాదలు కనిపించలేదు. నేను నా కూతురు ఇద్దరం ప్రభావితులం అయినాము.


అల్బానియాకు చెందిన మరొక మిత్రులు ముహర్రమ్ క్షేపా గారు తమ మనోభావాలను ఈ విధముగా వ్యక్త పరిచారు:


నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. జల్సా ఏర్పాట్లు అసాధారణముగా ఉన్నవి. ఓ ఖలీఫతుల్ ముస్లిమీన్! ఈ భవధీయుడు తన కుమారుడు, కోడలుతో కలసి ఈ జల్సాలో పాల్గొనడంను ఒక గౌరవంగా భావిస్తున్నాడు. ఈ భవధీయుడు తన కుటుంబ సభ్యులందరి తరుపున హుజూర్ సన్నిధిలో స్వచ్ఛమైన సద్భావన గల మనస్సుతో సలాంలు తెల్పుచున్నాడు. మీరు చాలా కార్యదీక్షతలో ఉంటారనే విషయం నాకు తెలుసు. కాని హుజూర్ సమయం తీసుకొని ఒకసారి అల్బానియాకు రావాలని మనసన్పూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడికి వచ్చిన తరువాత నా ఆలోచనలే మారిపోయాయి. నేను చాలా సంతోషముగా ఉన్నాను. ఇంతకు ముందు నేను అల్బానీయా జల్సాలో కూడ పాల్గొన్నాను. కాని ఇక్కడికి వచ్చిన తరువాతనే నేను మనస్పూర్తిగా జమాఅత్‌ను స్వీకరించాను.

(రాబోవు సంచికలో)




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz